

తెలంగాణ ప్రతి వార్త సంచలనం



హైదరాబాద్, విజయవాడ సంపుటి : 01 సంచిక : 265 శుక్రవారం 30 అక్టోబర్ 2026 పేజీలు : 8 వెల : 2/-

ఆర్ఎస్ఎస్ హెడ్‌క్వార్టర్స్ నాగ్‌పూర్‌లోనే బీజేపీని ఓడించామన్న మహేశ్ గౌడ్



మోదీ నియోజకవర్గం వారణాసిలోనూ బీజేపీ ఓటమి పాలైందని వెల్లడి

ధైర్యముంటే మోదీ ప్రెస్ మీట్ పెట్టాలని సవాల్

తెలంగాణలో 102 స్టాటిస్టికల్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్



స్టాటిస్టిక్స్ డిగ్రీ అర్హత ఉన్నవారికి సువర్ణావకాశం

నేటి నుంచి నవంబర్ 27 వరకు దరఖాస్తుల స్వీకరణ

ఎంపికైన వారికి రూ.1.06 లక్షల వరకు వేతనం

హైదరాబాద్‌లో నీటి వృథాకు చెక్..

'పానీ' యాప్ ప్రారంభించిన మంత్రి పొన్నం



భాగ్యనగరంలో తాగునీటి దుర్వినియోగాన్ని అరికట్టేందుకు రూపొందించిన 'పానీ' యాప్‌ను జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ ఆవిష్కరించారు. తాగునీటి సంరక్షణ కోసం హైదరాబాద్ జలమండలి ప్రత్యేక చర్యలు చేపట్టింది. - మిగతా 2లో



నవంబర్ 1న ఢిల్లీలో ఇండియా కూటమి భారీ నిరసన..

ఎస్ఐఆర్‌లో అక్రమాలు జరిగాయని ప్రతిపక్షాల ఆరోపణ

పండుగల సీజన్ దృష్ట్యా వాయిదా కోరిన వ్యాపార సంఘాలు

ప్రజాస్వామ్యం, రాజ్యాంగ పరిరక్షణే లక్ష్యమన్న రాహుల్ గాంధీ

2

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు క్షమాపణ చెప్పిన కొండా సురేఖ

రేవంత్ రెడ్డి క్యాబినెట్ నుంచి తొలగించిన తర్వాత ఈ పరిణామం

కొండా దంపతులు తిరిగి బీఆర్ఎస్‌లో చేరతారనే ఊహాగానాలకు బలం

కరవు పరిస్థితులను చంద్రబాబు గొప్పగా నిర్వహించారన్న కేటీఆర్



అక్కడ లేని కరవు తెలంగాణలో ఎందుకుందని ప్రభుత్వం పై విమర్శ

కొండా సురేఖ ఏం చెప్పారో పూర్తిగా చూడలేదని వెల్లడి


2

ఇజ్రాయెల్ ఎన్నికల్లో ఏ కూటమికీ దక్కని మెజారిటీ

ప్రభుత్వ ఏర్పాటులో కింగ్‌మేకర్‌గా మారిన అరబ్ పక్షాలు

ఓట్ల కొనుగోలు ఆరోపణల పై ముగ్గురి అరెస్ట్, విచారణ

2



మాజీ సైనికాధికారి అనుమానాస్పద మృతితో కొత్త ప్రశ్నలు

బంగ్లాదేశ్‌లో సంచలనం రేపిన ఘటన వెలుగులోకి వచ్చింది. మాజీ ప్రధాని షేక్ హసీనా దేశం విడిచిపోతున్న వీడియోతో సంబంధం ఉందని ప్రచారంలోకి వచ్చిన మాజీ వైమానిక దళ అధికారి కేఎం తహసీఫ్ సౌరీ (28) నదిలో శవమై కనిపించాడు. ఢాకాలోని తురాగ్ నది లో బుధవారం అతడి మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. అంతకు ముందు రోజు అతడు కనిపించ కుండా పోయాడు. - మిగతా 2లో



తెలంగాణలో 102 స్టాటిస్టికల్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువతకు రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. ఆర్థిక, గణాంక శాఖలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) నోటిఫికేషన్ జారీ చేసింది. మొత్తం 102 పోస్టులను భర్తీ చేయనున్నట్లు ప్రకటించింది. వీటిలో మండల ప్లానింగ్ అండ్ స్టాటిస్టికల్ ఆఫీసర్ (ఎంపీఎస్ఓ), డైరెక్టరేట్ ఆఫ్ ఎకనమిక్స్ అండ్ స్టాటిస్టిక్స్‌లో అసిస్టెంట్ స్టాటిస్టికల్ ఆఫీసర్ (ఏఎస్ఓ) పోస్టులు ఉన్నాయి. నేటి నుంచి ఈ పోస్టులకు దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభం కానుండగా, నవంబర్ 27 వరకు అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు.

అర్హతలు, వయోపరిమితి, ఫీజు వివరాలు

ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునేందుకు అవసరమైన అర్హతలు, వయోపరిమితి, ఫీజు వివరాలను టీజీపీఎస్సీ స్పష్టంగా వెల్లడించింది. స్టాటిస్టిక్స్‌ను ప్రధాన సబ్జెక్టుగా చదివి డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులు మాత్రమే ఈ ఉద్యోగాలకు అర్హులు. వయోపరిమితి విషయానికొస్తే, 2026 జులై 1 నాటికి అభ్యర్థుల వయసు కనీసం 18 ఏళ్లు నిండి, 44 ఏళ్లకు మించకూడదు. అయితే, ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగులు వంటి రిజర్వ్‌డ్ కేటగిరీల అభ్యర్థులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం వయోపరిమితిలో సడలింపులు వర్తిస్తాయి. దరఖాస్తు రుసుముగా ఓసీ, బీసీ అభ్యర్థులు రూ.1000 చెల్లించాల్సి ఉండగా, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగ అభ్యర్థులకు రూ.500గా నిర్ణయించారు.

ఆకర్షణీయమైన వేతనం.. కీలకమైన బాధ్యతలు

ఈ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు ఆకర్షణీయమైన వేతన స్కేలుతో పాటు సమాజంలో కీలక పాత్ర పోషించే అవకాశం లభిస్తుంది. కమిషన్ ప్రకటించిన ప్రకారం, ఉద్యోగంలో చేరిన వారికి నెలవారీ వేతనం రూ.36,750 నుంచి రూ.1,06,990 వరకు ఉంటుంది. ప్రభుత్వ పథకాల ప్రణాళిక, అమలులో ఈ పోస్టులది కీలక పాత్ర. మండల స్థాయిలో ప్రభుత్వానికి అవసరమైన గణాంకాలను సేకరించడం, వాటిని విశ్లేషించడం, అభివృద్ధి కార్యక్రమాలకు అవసరమైన సమాచారాన్ని ఉన్నతాధికారులకు నివేదించడం వంటివి వీరి ప్రధాన బాధ్యతలుగా ఉంటాయి.

పరీక్ష విధానం.. ముఖ్యమైన తేదీలు

ఈ పోస్టుల భర్తీకి సంబంధించి రాత పరీక్షను జనవరి నెలలో నిర్వహించేందుకు కమిషన్ సన్నాహాలు చేస్తోంది. పరీక్షకు వారం రోజుల ముందుగా అభ్యర్థులు తమ హాల్‌టికెట్లను టీజీపీఎస్సీ అధికారిక వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. నేడు దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభం కానున్నందున, ఆసక్తిగల అభ్యర్థులు చివరి తేదీ అయిన నవంబర్ 27 వరకు వేచి ఉండకుండా వీలైనంత త్వరగా దరఖాస్తు చేసుకోవాలని కమిషన్ సూచించింది. జోన్ల వారీగా ఖాళీలు, సిలబస్, పరీక్ష విధానం వంటి పూర్తి వివరాల కోసం అధికారిక నోటిఫికేషన్‌ను క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులు సూచిస్తున్నారు.

హైదరాబాద్‌లో నీటి వృథాకు చెక్.. 'పానీ' యాప్ ప్రారంభించిన మంత్రి పొన్నం

భాగ్యనగరంలో తాగునీటి దుర్వినియోగాన్ని అరికట్టేందుకు రూపొందించిన 'పానీ' యాప్‌ను జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ ఆవిష్కరించారు. తాగునీటి సంరక్షణ కోసం హైదరాబాద్ జలమండలి ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఈ మేరకు నగర పౌరులను భాగస్వాములను చేస్తూ 'పానీ' పేరుతో యాప్‌ను సిద్ధం చేసింది. దీనిని గురువారం జలమండలి కార్యాలయంలో మంత్రి పొన్నం, జలమండలి ఎండీ అశోక్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో నీటి దుర్వినియోగాన్ని అరికట్టేందుకే 'పానీ' యాప్‌ను రూపొందించినట్లు తెలిపారు. కేవలం జలమండలి అధికారులు, సిబ్బంది ద్వారానే అన్ని ప్రాంతాల్లో నీటి సంరక్షణ సాధ్యం కాదని పేర్కొన్నారు. అందుకే ప్రజలనూ భాగస్వాములను చేస్తున్నట్లు చెప్పారు. నీటి సంరక్షణపై ఆసక్తి ఉన్న ప్రతి పౌరుడు ఇందులో 'సేవ్ వాటర్ వాలంటీర్'గా నమోదు చేసుకునే అవకాశాన్ని కల్పించినట్లు మంత్రి తెలిపారు. ఈ యాప్‌లో ప్రతి పౌరుడు నమోదు చేసుకుని, వాలంటీర్‌గా ఫిర్యాదు చేయాలని పొన్నం సూచించారు. మరోవైపు, మహా నగరంలో భారీ వర్షాలు పడినప్పుడు నీటిని సంరక్షించడంపై ప్రజలు తగిన శ్రద్ధ చూపడం లేదని మంత్రి పేర్కొన్నారు. భూగర్భ జలాలను పెంచాల్సిన అవసరం ఉందని, ఈ బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ఇందుకు ప్రతి ఇంటి ఆవరణలోనూ ఇంకుడుగుంత ఏర్పాటు చేసి వర్షపు నీటిని ఒడిసిపట్టాలని పిలుపునిచ్చారు. నగర ప్రజల పై జరిమానాలు విధించడం ప్రభుత్వ ఉద్దేశం కాదని, నీటి పొదుపుపై అవగాహన కల్పించడానికే ప్రాధాన్యం ఇస్తున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు క్షమాపణ చెప్పిన కొండా సురేఖ

తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. మాజీ మంత్రి, కాంగ్రెస్ నాయకురాలు కొండా సురేఖ.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు క్షమాపణ చెప్పారు. గతంలో ఆయనపై చేసిన వ్యక్తిగత, నిరాధారమైన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నట్లు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా ప్రకటించారు. ఈ పరిణామంతో ఆమె తిరిగి బీఆర్ఎస్‌లో చేరతారనే ఊహాగానాలు జోరందుకున్నాయి. అప్పట్లో ప్రతిపక్షంపై చేసిన రాజకీయ విమర్శల్లో భాగంగానే ఆ వ్యాఖ్యలు చేశానని, కేటీఆర్‌ను గానీ, ఆయన కుటుంబ సభ్యులను గానీ ఉద్దేశపూర్వకంగా కించపరిచే ఉద్దేశం తనకు లేదని సురేఖ తన పోస్టులో స్పష్టం చేశారు. ఆ వ్యాఖ్యలను పూర్తిగా ఉపసంహరించుకుంటున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన క్యాబినెట్ నుంచి కొండా సురేఖను తొలగించిన కొన్ని రోజులకే ఈ పరిణామం జరగడం గమనార్హం. సరైన వివరణ ఇవ్వకుండా తనను మంత్రి పదవి నుంచి తొలగించడం పై ఆమె తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. బీసీ మహిళను కావడం వల్లే తనను తప్పించారా అని కూడా ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో కొండా సురేఖ, ఆమె భర్త మురళి కాంగ్రెస్‌ను వీడి తిరిగి సొంత గూటికి (బీఆర్ఎస్) చేరవచ్చని రాజకీయ వర్గాల్లో జోరుగా చర్చ జరుగుతోంది. కేటీఆర్‌తో ఉన్న పాత విభేదాలను పరిష్కరించుకుని, పార్టీలో చేరేందుకు మార్గం సుగమం చేసుకోవడంలో భాగంగానే ఈ క్షమాపణ చెప్పారని విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే, ఈ పరిణామం పై బీఆర్ఎస్ నాయకత్వం నుంచి ఇంకా ఎలాంటి స్పందన రాలేదు.

కరవు పరిస్థితులను చంద్రబాబు గొప్పగా నిర్వహించారన్న కేటీఆర్

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అభినందనలు కురిపించారు. తెలంగాణలో కరవు పరిస్థితులపై స్పందిస్తూ, పొరుగు రాష్ట్ర ముఖ్యమంత్రిని ఆయన ప్రశంసించడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. తెలంగాణ కంటే ఏపీలో ఎక్కువ కరవు ఉన్నప్పటికీ, చంద్రబాబు పరిస్థితులను సమర్థవంతంగా నిర్వహించారని కేటీఆర్ అన్నారు. పక్క రాష్ట్రాలైన ఏపీ, కర్ణాటకలో లేని కరవు తెలంగాణలోనే ఎందుకు వచ్చిందని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇది '30 శాతం కమీషన్ సర్కార్' అని రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలు చేశారని కూడా తెలిపారు. ఇదే సమయంలో, గతంలో తనపై చేసిన వ్యాఖ్యలకు మాజీ మంత్రి కొండా సురేఖ క్షమాపణ చెప్పడంపై కేటీఆర్ స్పందించారు. 'నిజం నిలకడ మీద తేలుతుంది' అని వ్యాఖ్యానించారు. కొండా సురేఖ ఏం చెప్పారో ఇంకా పూర్తిగా చూడలేదని, ఆ వివరాలు చూశాక లీగల్ టీమ్‌తో చర్చించి తదుపరి చర్యలపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఇటీవల ఒక పత్రిక కూడా క్షమాపణ చెప్పిందని గుర్తుచేశారు. ముమ్మందు తనపై ఫార్ములా-ఈ రేస్, విద్యుత్ కుంభకోణం వంటి తప్పుడు ఆరోపణలు చేసిన ప్రతి ఒక్కరూ పశ్చాత్తాపంతో క్షమాపణలు చెప్పక తప్పదని ఆయన అన్నారు. కాగా, అంతకుముందు మంత్రి కొండా సురేఖ ఎక్స్ వేదికగా కేటీఆర్‌కు బహిరంగ క్షమాపణలు చెప్పారు. అప్పటి రాజకీయ పరిస్థితుల్లో భాగంగా, ప్రతిపక్షాన్ని విమర్శించే క్రమంలోనే ఆ వ్యాఖ్యలు చేయాల్సి వచ్చిందని, కేటీఆర్‌ను వ్యక్తిగతంగా బాధపెట్టే ఉద్దేశం తనకు లేదని ఆమె స్పష్టం చేశారు.

ఆర్ఎస్ఎస్ హెడ్‌క్వార్టర్స్ నాగ్‌పూర్‌లోనే బీజేపీని ఓడించామన్న మహేశ్ గౌడ్

"ఎన్ని గెలిచామన్నది కాదు, ఎక్కడ గెలిచామన్నది ముఖ్యం. బీజేపీ అబ్బ అయిన ఆర్ఎస్ఎస్ హెడ్‌క్వార్టర్స్‌లోనే బీజేపీని ఓడించి, బ్యాలెట్ ద్వారా బుల్లెట్ దింపాం" అని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలపై ఆయన గురువారం హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. ప్రధాని మోదీ నియోజకవర్గమైన వారణాసి, ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయం ఉన్న నాగ్‌పూర్‌లలో బీజేపీ ఓటమిని ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. నాగ్‌పూర్ పట్టభద్రుల నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి అభిజిత్ వంజారి, బీజేపీ అభ్యర్థి సుధాకర్ కోహ్లేపై 3,271 ఓట్ల తేడాతో విజయం సాధించారని మహేశ్ గౌడ్ గుర్తుచేశారు. బీజేపీకి కంచుకోటలాంటి, కేంద్ర మంత్రి గడ్కరీ, ఫడ్నవీస్ వంటి నేతలు ప్రచారం చేసిన నాగ్‌పూర్‌లో కాంగ్రెస్ గెలవడం సాధారణ విషయం కాదన్నారు. ఇది బీజేపీ సిద్ధాంతాన్ని అక్కడి విద్యావంతులు,యువత తిరస్కరించడానికి నిదర్శనమని పేర్కొన్నారు. వారణాసిలో ఓటమి మోదీ పాలన పై ప్రజా వ్యతిరేకతను సూచిస్తోందని, ఈ ఓటమికి నైతిక బాధ్యత వహిస్తూ మోదీ తన వైఫల్యాలను అంగీకరించాలని డిమాండ్ చేశారు. ధైర్యముంటే ఈ ఫలితాలపై మోదీ ప్రెస్ మీట్ పెట్టాలని, గత 12 ఏళ్లుగా ఒక్క మీడియా సమావేశం కూడా నిర్వహించని ప్రధాని కేవలం ట్వీట్లకు పరిమితమయ్యారని ఎద్దేవా చేశారు. కర్ణాటకలో కాంగ్రెస్ ఓడిపోతే ప్రభుత్వ వ్యతిరేకత అనే బీజేపీ, వారణాసిలో ఓటమిని ఎందుకు మోదీకి వ్యతిరేకంగా చూడదని ప్రశ్నించారు. లక్నో నుంచి పట్నా వరకు బీజేపీకి ఎదురుదెబ్బలు తగులుతున్నాయని, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ సొంత ప్రాంతమైన గోరఖ్‌పూర్‌లో కేవలం 307 ఓట్ల మెజారిటీతో గెలవడమే దీనికి నిదర్శనమని అన్నారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీకి మూడంకెల సీట్లు కూడా రావని జోస్యం చెప్పారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో బీజేపీయేతర శక్తులకు ప్రజా మద్దతు పెరుగుతోందని, ఆయనే తదుపరి ప్రధాని అవుతారని విశ్వాసం వ్యక్తం చేశారు. 'ఓట్ల దొంగతనం'ను నిరసిస్తూ నవంబర్ 1న ఢిల్లీలో భారీ నిరసన చేపట్టనున్నామని, జాబితా నుంచి తొలగించిన 13.3 కోట్ల ఓట్లను వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.

నవంబర్ 1న ఢిల్లీలో ఇండియా కూటమి భారీ నిరసన..

ఓటర్ల జాబితాల సవరణలో అక్రమాలు జరిగాయంటూ ఎన్నికల సంఘానికి వ్యతిరేకంగా చేపట్టనున్న నిరసన కార్యక్రమాన్ని వాయిదా వేసే ప్రసక్తే లేదని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే స్పష్టం చేశారు. నవంబర్ 1న ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో ఇండియా కూటమి ఆధ్వర్యంలో భారీ నిరసన నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజల్లో చైతన్యం తీసుకురావడమే తమ పోరాట లక్ష్యమని పేర్కొన్నారు. ఎన్నికల సంఘం చేపడుతున్న 'ప్రత్యేక సమగ్ర సవరణ' (ఎస్ఐఆర్) ప్రక్రియలో ఓట్ల చోరీ, అక్రమాలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి ఈ నిరసనకు పిలుపునిచ్చింది. ఎన్నికల సంఘం ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ వ్యవహరించిన తీరుపై కూడా ఖర్గే విమర్శలు చేశారు. ఓటర్ల హక్కులకు భంగం కలుగుతోందని ఆరోపిస్తూ, ఈ అంశంపై తమ పోరాటం కొనసాగుతుందని చెప్పారు. అన్ని ప్రతిపక్ష పార్టీలు తమకు మద్దతుగా ఉన్నాయని వెల్లడించారు.

వాయిదా వేయాలని వ్యాపార సంఘాల విజ్ఞప్తి

పండుగల సీజన్‌లో భారీ ర్యాలీ నిర్వహిస్తే ఢిల్లీలో వ్యాపార కార్యకలాపాలు దెబ్బతింటాయని పలు వ్యాపార సంఘాలు ఆందోళన వ్యక్తం చేశాయి. ర్యాలీని మరో తేదీకి మార్చాలని రాహుల్ గాంధీని కోరాయి. పెద్ద ఎత్తున జనసమీకరణ వల్ల వ్యాపార వాతావరణం దెబ్బతినడంతో పాటు తమ జీవనోపాధిపై ప్రభావం పడుతుందని వ్యాపారులు పేర్కొన్నారు. అయితే ఈ విజ్ఞప్తుల నేపథ్యంలోనూ నవంబర్ 1న నిరసన కొనసాగుతుందని ఖర్గే స్పష్టం చేశారు.

ఇజ్రాయెల్ ఎన్నికల్లో ఏ కూటమికీ దక్కని మెజారిటీ

ఇజ్రాయెల్ సార్వత్రిక ఎన్నికల ఫలితాలు తీవ్ర ఉత్కంఠకు దారితీశాయి. ఏ కూటమికి ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన స్పష్టమైన మెజారిటీ లభించకపోవడంతో రాజకీయ అనిశ్చితి నెలకొంది. ఈ నేపథ్యంలో ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహుకు చెందిన లికుడ్ పార్టీ సంచలన ఆరోపణలు చేసింది. అరబ్ నేతృత్వంలోని పార్టీలు లంచాలు, బెదిరింపులు, హింసకు పాల్పడి ఎన్నికలను దొంగిలించాయని తీవ్రంగా విమర్శించింది. బుధవారం నాటికి దాదాపు 90 శాతం ఓట్లు లెక్కించగా, 120 స్థానాలున్న ఇజ్రాయెల్ పార్లమెంట్ 'నెస్సెట్'లో నెతన్యాహు నేతృత్వంలోని మితవాద కూటమి 53 సీట్లకు పరిమితమైనట్లు తెలుస్తోంది. మాజీ సైన్యాధిపతి గాడి ఐసెన్‌కోట్ నేతృత్వంలోని విపక్ష కూటమి 48 స్థానాల్లో నిలిచింది. ప్రభుత్వ ఏర్పాటుకు 61 సీట్ల మ్యాజిక్ ఫిగర్ అవసరం కాగా, రెండు కూటములూ ఆ మార్కును అందుకోలేకపోయాయి.

కింగ్‌మేకర్‌గా అరబ్ పార్టీలు

ఈ ఎన్నికల్లో అరబ్ నేతృత్వంలోని జాయింట్ లిస్ట్, రామ్ పార్టీలు చారిత్రక విజయాన్ని నమోదు చేశాయి. గతంతో పోలిస్తే దాదాపు రెట్టింపు స్థానాలు సాధించి, ఏకంగా 19 సీట్లను కైవసం చేసుకున్నాయి. దీంతో ప్రభుత్వ ఏర్పాటులో ఈ పార్టీలు కింగ్‌మేకర్‌గా అవతరించాయి. ఈ పరిణామంతోనే నెతన్యాహు వర్గం తీవ్ర ఆందోళనతో ఆరోపణలకు దిగింది. ఓటింగ్ శాతం కూడా గత 25 ఏళ్లలో ఎన్నడూ లేనంతగా 77 శాతానికి చేరడం గమనార్హం. "ఉగ్రవాదానికి, యూదు దేశ వినాశనానికి మద్దతిచ్చే అరబ్ పార్టీలు ఈ ఎన్నికలను దొంగిలించాయి" అని లికుడ్ పార్టీ ఒక ప్రకటనలో పేర్కొంది. ఓటర్లను ప్రలోభపెట్టడం, పోలింగ్ అధికారులను బెదిరించడం, నకిలీ ఓట్లు వేయడం వంటి అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించింది. దీనికి సంబంధించి వందలాది సాక్ష్యాలు, ఆధారాలను పోలీసులకు, సెంట్రల్ ఎలక్షన్స్ కమిటీకి సమర్పించినట్లు వెల్లడించింది. ఇప్పటికే రామ్ పార్టీకి ఓట్లు కొనుగోలు చేసేందుకు ప్రయత్నించారన్న ఆరోపణలపై ముగ్గురిని అరెస్ట్ చేసినట్లు పోలీసులు ధ్రువీకరించారు. వారి నుంచి నగదు, కవర్లు స్వాధీనం చేసుకున్నారు. అయితే, ఇది ఒకటీ అరా చోట్ల జరిగిన అసాధారణ ఘటన అని, దీనిపై విచారణ జరుగుతోందని ఎన్నికల కమిటీ తెలిపింది. పూర్తిస్థాయి అక్రమాల ఆరోపణలను కూడా సమీక్షిస్తున్నట్లు వెల్లడించింది. ప్రస్తుతానికి ఇరు కూటముల నేతలూ ప్రభుత్వ ఏర్పాటుకు ప్రయత్నిస్తామని చెబుతున్నారు. మరోసారి ఎన్నికలకు వెళ్లకుండా సంప్రదింపుల ద్వారా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని అధ్యక్షుడు ఐజాక్ హెర్జోగ్ పార్టీలకు పిలుపునిచ్చారు. తుది ఫలితాలు వెలువడి, కొత్త ప్రభుత్వం ఏర్పడే వరకు నెతన్యాహు ఆపద్ధర్మ ప్రధానిగా కొనసాగుతారు.

మాజీ సైనికాధికారి అనుమానాస్పద మృతితో కొత్త ప్రశ్నలు

బంగ్లాదేశ్‌లో సంచలనం రేపిన ఘటన వెలుగులోకి వచ్చింది. మాజీ ప్రధాని షేక్ హసీనా దేశం విడిచిపోతున్న వీడియోతో సంబంధం ఉందని ప్రచారంలోకి వచ్చిన మాజీ వైమానిక దళ అధికారి కేఎం తహసీఫ్ సొరీ (28) నదిలో శవమై కనిపించాడు. ఢాకాలోని తురాగ్ నదిలో బుధవారం అతడి మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. అంతకుముందు రోజు అతడు కనిపించకుండా పోయాడు. ఈ మరణం వెనుక అనుమానాలున్నాయని అతడి బంధువులు ఆరోపించడంతో ఈ ఘటన తీవ్ర చర్చకు దారితీసింది. అయితే, అతడిది హత్యా? ప్రమాదవశాత్తూ మునిగిపోయాడా? అన్నది ఇంకా తేలలేదు.

హసీనా దేశం విడిచిన వీడియోతో సంబంధం ఏంటి?


2024 ఆగస్టు 5న బంగ్లాదేశ్‌లో ప్రభుత్వ వ్యతిరేక ఆందోళనలు తీవ్రరూపం దాల్చడంతో అప్పటి ప్రధాని షేక్ హసీనా పదవికి రాజీనామా చేసి దేశం విడిచివెళ్లారు. ఆమె సైనిక విమానంలో బయలుదేరిన దృశ్యాలు అప్పట్లో సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారంలోకి వచ్చాయి. ఆ వీడియోను చిత్రీకరించిన వ్యక్తిగా తహసీఫ్ పేరు తెరపైకి వచ్చింది. అయితే, అతడే వీడియో తీశాడా? లేక వేరొకరు చిత్రీకరించిన దాన్ని మాత్రమే షేర్ చేశాడా? అనే విషయంలో అధికారిక నిర్ధారణ లేదు.

'నా సోదరుడిని చంపేశారు'.. బంధువు సంచలన ఆరోపణలు

తహసీఫ్ మరణంపై అతడి బంధువు మోష్కెకా జహాన్ తీవ్ర ఆరోపణలు చేశారు. హసీనా దేశం విడిచిన వీడియోను షేర్ చేసిన కారణంగా తహసీఫ్ వేధింపులకు గురయ్యాడని, చివరకు అతడిని హత్య చేశారని ఆమె సోషల్ మీడియాలో పేర్కొన్నారు. వీడియోను అతడు స్వయంగా చిత్రీకరించలేదని, మరో అధికారి తీసిన దాన్ని పౌరుడిగా షేర్ చేశాడని ఆమె పేర్కొన్నారు. వైమానిక దళం నుంచి పదవీ విరమణ చేసిన తర్వాత కూడా అతడిని నిఘా అధికారులు అనుసరిస్తున్నారని, మానసిక వేధింపులు కొనసాగాయని ఆమె పేర్కొన్నారు.

సంపాదకీయం

ప్రభుత్వం వద్దన్న 'దళిత' పదాన్ని వాడగలమా?



భాషలో కొన్ని పదాలకు నిఘంటువు చెప్పే అర్థం కంటే చరిత్ర చెప్పే అర్థమే ఎక్కువ. ఈ అర్థాల వెనుక సామాజిక అనుభవం, ఉద్యమం, సాహిత్యం ఉంటాయి. 'దళిత' అన్నది అటువంటి పదమే. అధికార వ్యవస్థలో షెడ్యూల్డ్ కులాలను సూచించేటప్పుడు 'దళిత్', 'హరిజన్' వంటి పదాలకు బదులు రాజ్యాంగబద్ధమైన 'షెడ్యూల్డ్ కులం' అన్న మాటనే వాడాలని ప్రభుత్వం సూచనలు చేసిన నేపథ్యంలో ఒక ముఖ్యమైన ప్రశ్న ముందుకొస్తోంది. ఇదే నియమాన్ని అకడమిక్ వ్యవస్థకూ వర్తింపజేయాలా? 'దళిత సాహిత్యం', 'దళిత వాదం', 'దళిత సాహిత్య విమర్శ', 'దళిత్ స్టడీస్' వంటి స్థిరపడిన పరిభాషలను ఇప్పుడు మార్చాలా?దళిత్' అన్నది రాజ్యాంగంలో వాడిన అధికారిక పదం కాదు. 'షెడ్యూల్డ్ క్యాస్ట్' అన్నదే నిర్దిష్ట రాజ్యాంగ న్యాయ పరిభాష. 2018 మార్చి 15వ తేదీన 'కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ' అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు ఒక సర్క్యులర్‌ను పంపింది. 1982, 1990, 2012 నాటి పూర్వ సూచనలను గుర్తు చేస్తూ, షెడ్యూల్డ్ క్యాస్ట్‌కు చెందిన వ్యక్తులను సూచించేటప్పుడు "అధికారిక లావాదేవీల్లోను, వ్యవహారాల్లోను, ధ్రువీకరణ పత్రాల్లోను" ' అన్న పదాన్నీ, ఇతర భారతీయ భాషల్లో దానికి తగిన అనువాదాన్నీ వాడాలని స్పష్టం చేసింది. మధ్యప్రదేశ్ హైకోర్టు డాక్టర్ మోహన్‌లాల్ మహర్ వర్సెస్ భారత ప్రభుత్వం కేసులో 2018 జనవరి 15న ఇచ్చిన ఉత్తర్వు దీనికి నేపథ్యం. అదే సంవత్సరం సమాచార, ప్రసార మంత్రిత్వశాఖ మీడియాకు ఇచ్చిన అడ్వయిజరీలో కూడా షెడ్యూల్డ్ క్యాస్టులకు చెందిన వ్యక్తులను సూచించేటప్పుడు 'దళిత్'కు బదులుగా రాజ్యాంగబద్ధమైన పదాన్ని వాడాలని సూచించింది. అయితే 'దళిత సాహిత్యం' వంటి చారిత్రక, సాహిత్య పరిభా షను ఉపయోగించరాదని ఆ అడ్వయిజరీ పేర్కొనలేదు. ఇక్కడ ఒక కీలకమైన భేదాన్ని గుర్తించాలి. ప్రభుత్వ రికార్డులో ఒక వ్యక్తి సామాజిక వర్గాన్ని గుర్తించడం ఒక విషయం. సాహిత్య చరిత్రలో ఏర్పడిన ఒక ఉద్యమాన్ని 'దళిత సాహిత్యం'గా అధ్యయనం చేయడం మరో విషయం. 'దళిత' అనే పదం భారతీయ సామాజిక, సాహిత్య చరిత్రలో ప్రత్యేకమైన ప్రయాణం చేసింది. అంబేడ్కర్ ఆలోచనల ప్రభావంతో మహారాష్ట్రలో ఏర్పడిన సామాజిక చైతన్యం, 1970ల దళిత్ పాంథర్స్ ఉద్యమం దీనికి కొత్త సాంస్కృతిక, సాహిత్య వ్యక్తీకరణను ఇచ్చాయి. మరాఠీలో బలంగా రూపుదిద్దుకున్న దళిత రచన తెలుగు, కన్నడ, తమిళ, మలయాళ, హిందీ తదితర భారతీయ భాషలకు విస్తరించింది. తెలుగు సాహిత్యంలోనూ దళిత కవిత్వం, కథ, నవల, ఆత్మకథ, దళితవాదం, దళిత సాహిత్య విమర్శ ప్రత్యేక అధ్యయన రంగాలుగా స్థిరపడ్డాయి. దేశంలోని ప్రముఖ విశ్వవిద్యా లయాల పాఠ్యప్రణాళికల్లో కూడా 'దళిత' పదం విస్తృతంగా వాడకంలో ఉంది. 'దళిత్ స్టడీస్' వంటి ఎన్నో కోర్సుల్లో 'దళిత' పదం అకడమిక్ పరిభాషగా స్థిరపడిపోయింది.ఇక్కడే అసలు ప్రశ్న వస్తున్నది. 'దళిత్ లిటరేచర్'ను 'షెడ్యూల్డ్ క్యాస్ట్ లిటరేచర్'గా మార్చితే రెండూ ఒకే భావాన్ని వ్యక్తం చేస్తాయా? 'షెడ్యూల్డ్ కులం' అనేది రాజ్యాంగపరంగా నిర్వచితమైన వర్గం. 'దళిత సాహిత్యం' అనేది మాత్రం చారిత్రక అనుభవం, సామాజిక చైతన్యం, ప్రతిఘటన, సాహిత్య వ్యక్తీకరణల నేపథ్యంలో రూపుదిద్దుకున్న భావన. ఈ రెండు పదాల భావపరిధులు సమానమైనవి కావు. ఒకదాన్ని మరొకదానితో యాంత్రికంగా భర్తీ చేస్తే సాహిత్య, చారిత్రక అర్థపరిధి మారవచ్చు. అదే సమయంలో 'దళిత్' అనే పదాన్ని ప్రతి వ్యక్తీ లేదా ప్రతి సమూహమూ స్వీయగుర్తింపుగా అంగీకరిస్తుందని కూడా భావించలేము. ఈ పదాన్ని అభ్యంతరకరంగా భావించే దృక్పథాలూ ఉన్నాయి. అందుకే వ్యక్తుల సామాజిక వర్గాన్ని అధికారికంగా నమోదు చేసే సందర్భంలో రాజ్యాంగ పరిభాషను పాటించాలన్న ప్రభుత్వ సూచనకు ప్రత్యేక ప్రాముఖ్యం ఉన్నది.విశ్వవిద్యాలయాలు ప్రభుత్వ లేదా చట్టబద్ధ సంస్థలే కాబట్టి మరో ప్రశ్న సహజంగా వస్తుంది: వాటి పరిపాలనా పత్రాలు అధికారికమైనవే అయినప్పుడు పాఠ్యప్రణాళికల్లోని 'దళిత్' అన్న పదం వాడకం పరిస్థితి ఏమిటి? ఇక్కడ పత్రం స్వభావంతో పాటు పదం ఉపయోగిస్తున్న ప్రయో జనాన్ని కూడా చూడాలి. ఒక విద్యార్థి సామాజిక వర్గాన్ని నమోదు చేయడం పరిపాలనాపరమైన గుర్తింపు. ఒక చారిత్రక సాహిత్య ఉద్యమాన్ని పాఠ్యాం శంగా పేర్కొనడం అకడమిక్ వర్గీకరణ.18 సెప్టెంబరు 2026 తేదీన చిత్తూరు జిల్లా కలెక్టరు అధికారికంగా ఒక ఉత్తర్వు వెలువరించారు. జిల్లాలో అందరు అధికారులతోపాటు, ద్రవిడ యూనివర్సిటీ, అపోలో యూనివ ర్సిటీలకు కూడా ఈ ఉత్తర్వులను ఉద్దేశించారు. ఇందులో 'హరిజన్', 'గిరిజన్' పదాలతోపాటు 'దళిత్' పదాన్ని కూడా అధికారిక వ్యవహారాలలోను, లావాదేవీలలోను, ధ్రువీకరణ పత్రాలలోను వాడకూడదని, అందుకు బదులు 'షెడ్యూల్డ్ క్యాస్ట్' అని ఇంగ్లీషు గానీ, లేదా స్థానిక భాషల్లో అందుకు సరిసమానమై అనువాదాన్ని గానీ వాడాలని ఆదేశించారు. విశ్వవిద్యాల యాలను కూడా కలెక్టరు తమ ఉత్తర్వు పరిధిలోకి చేర్చిన ఈ సందర్భంలో-- "దళిత" పదం వెనుక ఉన్న సామాజిక అనుభవం, ఉద్యమం, సాహిత్య అర్థాన్ని మరచిపోయి ఆ పదాన్ని మొత్తంగా వాడటం మానేయాలా అన్న ప్రశ్న ఏర్పడుతున్నది.

దేశం లోనే అత్యధిక వడ్లు పండించిన రాష్ట్రం

తెహెల్క న్యూస్ హైదరాబాద్ యం.విజయకుమారు



కొనలేని స్థితిలో ఉన్నామని చెప్పిన సర్కార్ ఎన్నో కొర్రీలు పెట్టీ,తడి,తరుగు అని రైతులనుఇబ్బందులకు గురిచేసిన పౌర సరఫరాల శాఖ.చివరికి 2400 కొని చేతులు దులుపూకున్న అధికారులు.. లెక్కకు మించి కొన్న వడ్లు,బియ్యం ఎక్కడ ఇప్పుడు ఎల్ నీ నో అంటూ కృత్రిమ కరువు సృష్టించిన వ్యాపారులు,4 వేలున్న బియ్యం ధర 10 వేలకు అమ్ముతున్న సందర్భం.కూలీలు,బడుగు బలహీన వర్గాల ప్రజలు కిలో బియ్యం కే 100 పెట్టీ కొని తినగలరా ? ఒక్క బియ్యం ధరలే కాదు ప్రతి నిత్యవసర వస్తువులు, సరుకుల ధరలు ఆకాశానికి ఎగబాకి సామాన్యుని నడ్డివిరుస్తున్నా చోద్యం చూస్తున్న పాలకవర్గం. వ్యాపా రులను నిత్యవసర సరుకుల ధరలు ఆకాశానికి అంటే విధంగా చేయకుండా నిత్యవసర సరుకుల ధరల నియంత్రణ చట్టం ఉంది.కానీ అది ఎప్పుడూ జన బాహుళ్యం అధిక ధర రలతో నష్ట పోనీ విధంగా అమలు చేసిన దాఖలాలు శూన్యమని చెప్పొచ్చు.మరో విశేషం ఏమిటంటే ఎన్నడూ రైతులకు సర్కార్ ఇచ్చే ధరకన్న ఎక్కువ పెట్టీ వడ్లను కొన్నదికూడా గతం లో లేదు.ప్రస్తుతం ప్రైవేట్ వ్యాపారులు కింటాలుకు 4 వేల రూపాయల పై చిలుకు పెట్టీ రైతు దగ్గరకే వెళ్లి కొంటున్న సందర్భం.ఎక్కువ ధర వస్తున్నందున రైతు తమ పంటను ప్రైవేట్ వ్యక్తులకు అమ్మడమే చేస్తారు.ప్రభుత్వానికి అమ్మి నష్టం తెచ్చుకొనే పరిస్థితి ఉండదు గదా, లేవీ కొనడం లో ఈ సారి పౌర సరఫరాల శాఖ నిర్ణయించుకున్న లక్ష్యం ను చేరుకునే అవకాశం దాదాపు లేదనే చెప్పొచ్చు. ధరలను నియంత్రించలేని సర్కార్ జనాగ్రహాన్ని చూడక తప్పదేమో ? ప్రభుత్వం,పాలకవర్గం మేలుకొని అత్యవసర ,నిత్యావసరాల ధరల నియంత్రణ చట్టం అమలు చేస్తేనే సామాన్యునికి ధరలు అందుబాటులో ఉండి,రెండు పూటల తినే అవకాశం ఉంటుంది.

పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా రామన్న పేటలో 2K రన్ నిర్వహణ

-హాజ రైన జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఐపీఎస్.

తెహెల్క న్యూస్ భువనగిరి 29-10-2026



పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగాయాదాద్రి భువనగిరి జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో రామన్నపేటలో 2ఖ రన్ నిర్వహించారు.ఈ కార్యక్రమాని కి జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఐపీఎస్ హాజరై,రన్‌లో ముందుం డి పాల్గొని పోలీసు అధికారులు, సిబ్బంది,విద్యార్థులు,యువత కు ఉత్సాహాన్ని కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.ప్రతి ఒక్కరూ తమఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని,ప్రతి రోజూ వ్యాయామం చేయడం ద్వారా శారీరక దృఢత్వంతో పా టు మానసిక ఉల్లాసాన్ని పొంద వచ్చని సూచించారు.పోలీసు వి ధుల్లో శారీరక దారుఢ్యం,క్రమశి క్షణ ఎంతో ముఖ్యమనిపేర్కొ న్నారు. విద్యార్థులు,యువత ఆరో గ్యకంమైన జీవనశైలిని అ లవర్చుకోవాలని,ఫిట్‌గా ఉండేందుకు నిత్యం వ్యాయామం చేయాలని పిలుపునిచ్చారు. పోలీసు అమరవీరుల త్యాగాల నుస్మరించుకుంటూ ప్రజల్లో ఆరో గ్యంపై అవగాహన కల్పించడం, పోలీసు శాఖకు మరియు ప్రజల కు మధ్య సత్సంబంధాలను మరింత బలోపేతం చేయ డం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఈ కార్య క్రమంలో చౌటుప్పల్ డీ ఎస్పీ మధుసూదన్ రెడ్డి, రామన్న పేట సీఐ ఎం.రవి,రామన్నపేట ఎస్ఐ జి. సతీష్, వలిగొండ ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి,ఆత్మకూరు (ఎం) ఎస్ఐ లక్ష్మీనారాయణ,మోత్కూ రు ఎస్ఐసతీష్, అడ్డగూడూరు ఎస్ఐ వెంకట్ రెడ్డి,ఏఎస్ఐ సు రేందర్, హెడ్ కానిస్టేబుళ్లు కమ లాకర్, వెంకటేశ్వర్లు, పోలీసు బంది లింగ స్వామి,స్వామి నాయక్, ప్రవీణ్, ప్రశాంత్, స్వామి, మధు,కృష్ణమూర్తి,నరసింహా,లా వణ్య, కవిత, సైదులు,సైదయ్య తదితరులు పాల్గొ న్నారు. కళాశాల విద్యార్థులు, స్థానిక ప్రజలు, స్వచ్ఛం దసేవా సంస్థల నిర్వా హకులు పాల్గొని 2K రన్‌ను విజయవంతం చేశారు.

మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికహారంతో నాణ్యమైన

పరిశుభ్రమైన ఆహారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

తెహెల్క న్యూస్ భువనగిరి 29-10-2026



వలిగొండ మండలం వెలువర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్న త పాఠశాలను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సందర్శించి, పాఠశాలలో విద్యాబోధన, విద్యా ర్థులకు కల్పిస్తున్న మౌలిక సదు పాయాలు, మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును పరిశీలించారు. పాఠశాలలో మొత్తం ఎంతమంది విద్యార్థులు చదువుతున్నారని, ఎంతమంది ఉపాధ్యాయులు విధులు నిర్వహిస్తున్నారు. అనే వివరాలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు త్రాగునీటి సదు పాయం అందుబాటులో ఉందా, సరిపడా మరుగుదొడ్లు ఉన్నా యా,వాటిని క్రమం తప్పకుండా శుభ్రంచేస్తున్నారా అనే విషయా లను పరిశీలించారు. విద్యార్థులకు పరిశుభ్రమైన వా తావరణంలో విద్యనభ్యసించేలా అవసరమైన సౌక ర్యాలు కల్పిం చాలని సూచించారు.పదో తరగతి విద్యార్థులతో జిల్లా కలెక్టర్ మాట్లాడి,వారితో పాఠ్య పుస్తకాలను చదివించారు. వార్షిక పరీక్షలకు ఎలా సిద్ధం కావాలి,చదువుపై ఏకాగ్రత ఎలా పెంచుకోవాలి అనే అంశాలపై వి ద్యార్థులకు అవగాహన కల్పించారు. పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించేందుకు ప్రణాళికాబద్ధం గా చదువుతూ, ఉపాధ్యాయుల సూచనలను పాటించాలని తెలిపారు.ఆరో తరగతి విద్యార్థు లతో కలెక్టర్ మాట్లడుతూ, వారికి ఇష్టమైన సబ్జెక్టు లు ఏవి అని,భవిష్యత్తులో ఏ రంగంలో రాణించాలని కోరుకుంటున్నారు అనే విషయాలను కలెక్టర్ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు తమ లక్ష్యాలను ని ర్దేశించు కుని, వాటిని సాధించేం దుకు చిన్నప్పటి నుంచే క్రమశిక్ష ణతో చదువుకోవాలని సూచిం చారు. పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనా న్ని పరిశీలించారు.ఆరోజు విద్యార్థులకు వడ్డించనున్న ఆహార ప దార్థాల నాణ్యతను ,ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం భో జనం అందిస్తున్నారా లేదా అనే విషయాలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధి కారి భిక్షపతి, ఉపాధ్యాయులు సంబంధిత అది, కారులు పాల్గొ న్నారు.

35వ వార్డులో అభివృద్ధి పనులకు శ్రీకారం

తెహెల్క న్యూస్ అక్టోబర్ 29,సూర్యాపేట:



పట్టణంలోని వార్డుల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, అవసరమైన మౌలిక సదుపా యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని నల్లగొం డ--ఖమ్మం--వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, తెలం గాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాధి అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 35వ వార్డులో కౌన్సిలర్ జ్యోతి శ్రీవిద్య కరుణాకర్ ఆధ్వర్యంలో మున్సిపల్ జనరల్ ఫండ్ నుంచి రూ. 5 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు, డ్రైనేజీ లైన్ నిర్మాణ పనులకు వారు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ వార్డుల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజలకు మెరుగైన రహదారులు, డ్రైనేజీ వ్యవస్థతో పాటు అవసరమైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యమ న్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపడుతూ మెరుగైన జీవన సౌకర్యాలు అందిం చేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్ర మంలో రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతు భాస్కర్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండీ షఫీ ఉల్లా, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వెలుగు వెంకన్న, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, మున్సిపల్ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

31న ఏఐటీయూసీ 107వ ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయండి

తెహెల్క న్యూస్ భువనగిరి 29-10-2026



కార్మికుల హక్కుల కోసం ఏఐటీ యూసీ నిరంతరం పోరాటాలు నిర్వహిస్తోందని ఏఐటీయూసీ జిల్లా అధ్య క్షులు బోలగాని సత్య నారాయణ అన్నారు.ఈ నెల 31 న నిర్వహించనున్న ఏఐటీయూ సీ 107వ ఆవి ర్భావ దినోత్సవా న్ని కార్మికులు,నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవం తం చేయాలని పిలుపు నిచ్చారు. భువనగిరిలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన ఏఐటీయూసీ ముఖ్య నాయకు ల సమావేశంలో సత్యనారాయ ణ మాట్లాడుతూ.1920 అక్టోబర్ 31న స్థాపించబడిన ఏఐటీయూ సీ దేశవ్యా ప్తంగా కార్మికులహక్కు ల కోసంఅనేక పోరాటాలు నిర్వ హించిందని తెలిపారు. కార్మికులు పోరాడి సాధించుకు న్న హక్కులను కాపాడుకోవడం తో పాటు,నేటికీ ఎదురవుతున్న సమస్యల పరిష్కారం కోసం ఐ క్యంగా ఉద్యమించాల్సిన అవస రం ఉంద న్నారు. కార్మికులహక్కు లను హరించే విధంగా కేంద్ర ప్ర భుత్వం నూతనంగా తీసుకువ చ్చిన 4 లేబర్ కోడ్ లను కార్మికు లంతావ్యతిరేకించాలని అన్నారు ఉద్యోగ భద్రత,కనీస వేతనాలు, కార్మిక సంక్షేమం కోసం పోరాటా లను మరింత బలోపేతం చేయా లని పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు కార్మిక కోడ్‌లను రద్దు చేయా లని, కార్మికులకు రక్షణ కల్పించే చట్టాలను పటిష్టం గా అమలు చేయాలని డిమాండ్ చేశారు. అసం ఘటిత రంగ కార్మి కులు ఎదుర్కొంటున్న సమ స్యల పరిష్కారానికి సంఘటిత పోరా టాలే మార్గమని, జిల్లాలోని వివి ధ రంగాల కార్మికులను ఏకతాటి పైకి తీసుకొచ్చి ఏఐటీయూసీని మరింత బలోపేతం చేయాలని నాయకులకు సూచించారు. ఈ సమావే శంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్,జిల్లా ఉపాధ్యక్షులు గన బోయిన వెంకటేష్, పల్లె శ్రీనివాస్, కోశాధికారిసామల శోభన్ బాబు జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎల్లంకి మహేష్, పాపగల్ల శంకర య్య కన గళ్ల శ్రీను,పిన్నంజగన్,గొరిగే శంక రయ్య, ముదిగొండ బసవయ్య, నరసింహ,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎస్ యుఐ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యనిర్వాహక సమావేశం

తెహెల్క న్యూస్ భువనగిరి 29-10-2026



జిల్లా జగ్జీవన్‌రావు భవన్‌లో ఎన్ ఎస్ యుఐ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు గడ్డమీది నిఖిల్ గౌడ్ ఆధ్వర్యంలో జిల్లా కార్యని ర్వాహక సమావేశం నిర్వహించ డం జరిగింది. ఈ సమావేశంలో పెద్ద ఎత్తున ఎన్ఎస్ యుఐ నా యకులు, కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గడ్డమీది నిఖిల్ గౌడ్ కార్యకర్తల ను ఉద్దే శించి మాట్లాడుతూ, రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో NSUI నాయకులు కీలక పాత్ర పోషించి,మన ఎమ్మెల్సీ అభ్యర్థి సర్వోత్తం రెడ్డిని భారీ మెజారిటీ తో గెలిపించేందుకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని పిలుపు నిచ్చారు అదేవిధంగా,నవంబర్1నఢిల్లీలో రాహుల్ గాంధీ చేపట్టనున్న ర్యాలీలో NSUI నాయకులు, కార్యక ర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజ యవంతం చేయాలని కోరారు. అలాగే, NSUI యాదాద్రి భువన గిరి జిల్లా నూతన కమిటీతో పాటు మండల, నియోజకవర్గ కమిటీలను బలోపేతం చేయడం విద్యార్థి నాయకత్వాన్ని మరింత విస్తరించడం లక్ష్య ంగా ఉత్సాహం గా పనిచేయాలనుకునే నాయకు లు, విద్యార్థుల పేర్లను సేకరించ డం జరిగింది.విద్యార్థుల హక్కుల సాధన కోసం, విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం,NSUI సంస్థను క్షేత్రస్థాయిలోమరింత బలో పేతం చేయ డానికి ప్రతి ఒక్కరూ ఐక్యం గా పనిచే యాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్ర మంలో రాష్ట్ర కార్యవ ర్గ సభ్యులు బండారి ప్రశాంత్, బొల్లాపల్లి వినయ్, మండలమాజీ అధ్యక్షులు,మాజీ జిల్లా కమిటీ నాయకులు,కళాశాల కమిటీ నా యకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

నార్త్ సిటీ విద్యార్థుల ర్యాలీ

(హైదరాబాద్ అక్టోబర్ 29 తెహెల్క న్యూస్)



నీటిని వృధాచేయరదు అంటూ సూరారం ఎక్స్ రోడ్డు వరకు ర్యాలీ. రవీందర్ ముదిరాజ్ అధ్యక్షతనలో నీటిని వృథాగా పోకుండా చూసుకోవాలని తెలిపారు. వర్షపు నీటిని కాపాడాలని ఇంకుడు గుంతలు తీయాలని, ఇంకుడు గుంత ఉంటేనే బోరు వేయ డానికి అనుమతి ఇవ్వాలని,బోరు వేసేటప్పుడు వచ్చే నీరు బయట రాకూడదని నార్త్ సిటీ స్కూల్, కుత్బు ల్లాపూర్,జోన్,సిఎంసి కార్పొరేషన్ మేడ్చల్ జిల్లా సూరారం లోని నార్త్ సిటీ విద్యార్థులు ర్యాలీ చేశారు. నీటిని వరద చేయరాదు అంటూ నినాదాలు చేస్తూ ఊరేగింపుగా ర్యాలీ నిర్వహించి,రవీందర్ ముదిరాజ్ మాట్లాడుతూ,బంధువులు వచ్చినప్పుడు చిన్న గ్లాసులో నీళ్లు ఇస్తామని కూర్చోండి.స్నానం చేస్తామని వేస్టెన్ కుండీలో నీళ్లు వృధా పోకుండా, అందులో ఒక లీటర్ నీళ్ల బాటిల్ నీళ్లు నింపి వేయాలని,స్టీల్ ప్లేట్లు కాకుండా గ్రామాల నుంచి ఇస్తరాకులు తెచ్చి అందులో భోజనం చేయాలని చిన్న జగ్గుతో కూర్చొని స్నానం చేయాలని,నీటిని పొదుపుగా వాడలని,భారీ ర్యాలీ నిర్వహించి నర్సిటీ స్కూల్ విద్యార్థులు సా మాజిక పర్యావరణ ప్రేమికులు కోల రవీందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో, విద్యార్థులు స్లోగన్ రవీందర్ ముదిరాజ్ సాక్షి గా విద్యార్థులు ప్రమాణం చేశారు. ఇంకుడు గుంతలు ఉంటేనే బ్యాంకులు రు ణాలు ఇవ్వాలని, ప్లాట్లు ఇల్లు రిజిస్ట్రేషన్ చేయాలని, విద్యార్థులు డిమాండ్ చేయడం జరిగింది.భవిష్యత్తులో నీరు లేకపోతే మనుగడ సాధ్యం కాదని,ప్రతి వర్ష బొట్టును ఒరిసి పట్టుకో వాలని ,నీటిని పొదుపుగా వాడాలని వీధుల గుండా విద్యార్థులచే ర్యాలీ నిర్వహించిన రవీందర్ ముదిరాజ్ పర్యావరణ ప్రేమికులు ఈ కార్యక్రమంలో సిఎంసి అధికారిని, పాఠశాల డ్రైవర్స్, తదితరులు పాల్గొన్నారు.

చిరు వ్యాపారులకు అండగా నిలిచిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

ఎల్బీనగర్, అక్టోబర్ 29, తెహెల్క న్యూస్ ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.

పేద చిరు వ్యాపారుల జీవనోపాధికి ప్రత్యామ్నాయం చూపిన తర్వాతే తదుపరి చర్యలు చేపట్టాలి. ఎల్బీ నగర్ నియోజకవర్గ పరిధిలోని టీకేఆర్ ఆర్చ్ నుంచి టీకేఆర్ కాలేజీ వరకు 100 అడుగుల రహదారి నిర్మాణ ప్రణాళికలో భాగంగా రహదారి పక్కన వ్యాపా రాలు నిర్వహించుకుంటున్న చిరు వ్యాపారులకు చెం దిన డబ్బాలను తొలగించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఈరోజు ఉదయం 6 గంటలకు సంఘ టనా స్థలాన్ని సందర్శించి, పరిస్థితిని పరిశీలించి బాధిత చిరు వ్యాపారులతో మాట్లాడి వారి సమస్య లను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బాధిత చిరు వ్యాపారులు తమ ఆవేదనను ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వచ్చారు. రహదారికి అడ్డంగా ఉందని చెబుతున్న టీకేఆర్ ఆర్చ్‌ను తొలగించకుండా, నందనవనం ప్రాం తంలో తమ జీవనోపాధి కోసం చిన్నచిన్న వ్యాపారాలు చేసుకుంటున్న పేద చిరు వ్యాపారుల డబ్బాలను మాత్రమే కూల్చివేయడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. పేదలకు ఒక న్యాయం, రాజకీయ అండదండలు ఉన్నవారికి మరో న్యాయ మా? అని తమ ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి జీహెచ్ఎంసీ కమిషనర్ శ్రీ వికాస్ మహాతో ఫోన్‌లో మాట్లాడి, చిరు వ్యాపారుల జీవనోపాధిని దృష్టిలో ఉంచుకొని కొన్ని రోజులపాటు కూల్చివేతలను నిలిపివేయాలని కోరా రు. పేద చిరు వ్యాపారులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి, వారి జీవనోపాధికి ఇబ్బంది కలగకుండా తగిన ప్రణాళిక సిద్ధం చేసిన అనంతరమే తదుపరి చర్యలు చేపట్టాలని సూచించారు. ఎమ్మెల్యే చేసిన విజ్ఞప్తికి జోనల్ కమిషనర్ కూడా సానుకూలంగా స్పందించి సంఘీభావం తెలిపారు.అభివృద్ధి పనులు జరగడం ఎంత ముఖ్యమో, వాటిపై ఆధారపడి జీవిస్తున్న పేద కుటుంబాల జీవనోపాధిని కాపాడటం కూడా అంతే ముఖ్యం. అభివృద్ధి కార్యక్రమాల వల్ల చిరు వ్యాపా రులు ఉపాధి కోల్పోకుండా, వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు కల్పిస్తూ అందరికీ న్యాయం జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ భారస అధ్య క్షులు సత్యంచారి,మహిళా అధ్యక్షురాలు ఆదిలక్ష్మి, నాయకులు శ్రీనివాస్ నాయక్,కాప్ర నాయక్,గోపి మధు, నాగిరెడ్డి, భిక్షపతి, సాయియాదవ్, మహేం దర్, కృష్ణ, నరేష్,రెడ్డిమాల కృష్ణ,విష్ణు గౌడ్, అనిత, కింగ్ మధు తదితరులు పాల్గొన్నారు.

జనగామలో పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా ఓపెన్ హౌస్ కార్యక్రమం

-జనగామ సిఐ సత్యనారాయణ రెడ్డి



(జనగామ అక్టోబర్ 29 తెహెల్క న్యూస్ ప్రతినిధి సాగర్)

జనగామ జిల్లా కేంద్రంలోని మాంగల్య ఫంక్షన్ హాల్‌లో పోలీస్ అమం ఈరుల వారోత్సవాల సందర్భంగా ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహిం చారు. జనగామ పట్టణ సిఐ సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ. వరంగల్ పోలీస్ కమిషనర్, జనగామ డిసిపి రాజమహేంద్ర నాయక్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఓపెన్ హౌస్ నిర్వహించాము పోలీస్ శాఖ పనితీరు శాంతి భద్రతల పరిరక్షణ ట్రాఫిక్ నియమాలు, సైబర్ నేరాలు మాదకద్రవ్యాల దుర్వినియోగం వంటి అంశాలపై అవగాహన కల్పిం చేందుకు ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ విధులు బాధ్యతలు పోలీసులు పనితీరు గురించి వివరించారు పోలీస్ వ్యవస్థ ఎలా పనిచేస్తుందో తెలుసుకునే అవకాశం స్కూల్ పిల్లలకు కల్పించారు అలాగే పోలీసులకు ప్రజలకు మధ్య సత్సబంధాలు కలిగి ఉండటం యొక్క ప్రాముఖ్యతను వివరించారు విద్యార్థులు చట్టాల పైన అవగాహన పెంపొందించుకొని ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సైబర్ నేరాలు మరియు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు అలాగే విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగాలను విద్యార్థులకు వివరించారు. పోలీసు శాఖ ఉపయోగించే ఆయుధాలు, పరికరాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ సత్యనారాయణ రెడ్డి, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ మయాంక్ సింగ్ కు పార్కుల దుస్థితిపై వినతి పత్రం ఇచ్చిన : జనసేన నాయకులు



కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ అక్టోబర్ 29

కేపిహెచ్ బి నాలుగవ ఫేస్‌లోని పార్కులు సరైన నిర్వహణ లేక పూర్తిగా నిర్వీర్యంగా మారాయని పార్కులలో పిచ్చిమొక్కలు పెరిగిపోవడం, చెత్తాచెదారంతో నిండిపోవడంతో పారిశుద్ధ్యం తీవ్రంగా దెబ్బతిన్నదని పిచ్చిమొక్కల కారణంగా పాముల బెడద తీవ్రమైందని, కేవలం రాత్రి వేళల్లోనే కాకుండా పగటిపూట కూడా పాములు సంచరిస్తూ చుటు ప్పక్కల ఇళ్లలోకి వస్తున్నాయని దీని వలన కాలనీవాసులు ముఖ్యంగా చిన్నారుల తల్లిదండ్రులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారని, అంతేకాకుండా, పార్కుల సరైన పర్యవేక్షణ లేకపోవడం వల్ల తాగు బోతులకు అడ్డాగా మారాయని కాలనీ వాసుల నుండి జనసేన నాయ కులకు తెలియజేయడం వలన కాలనీవాసుల భద్రత మరియు ఆరో గ్యాన్ని దృష్టిలో ఉంచుకుని, జీహెచ్ఎంసీ అధికారులు తక్షణమే స్పందిం చాలని కోరుతూ కాలనీ వాసుల తరుపున కూకట్ పల్లి జోనల్ కమిషనర్ మయాంక్ సింగ్ కి జనసేన నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు వివరించిన సమస్యలను జోనల్ కమిషనర్ మయాంక్ సింగ్ సానుకూలంగా స్వీకరించారు, కాలనీవాసులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై స్పందిస్తూ, సంబంధిత సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కొల్లా శంకర్, ఆళ్ల నరేంద్ర, పోలేబోయిన శ్రీనివాస్ గోవిందా, పి.గోపి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను దీవించిన ఐఎంఏ బృందం



కోదాడ ,అక్టోబర్ 29 తెహెల్క న్యూస్



కోదాడ పట్టణంలోని వేమూరి సుధాకర్ ఫంక్షన్ హాల్ లో ఏనుగుల అప్పారావు కళ్యాణి ఏకైక పుత్రిక వివాహ వేడుకల్లో పాల్గొని నూతన దంపతులైన వీరబాబు ,శ్రీ లీల శ్రావ్య లను దీవించిన కోదాడ ఇండి యన్ మెడికల్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు ఉప్పుల శ్రీనివాసరెడ్డి డాక్టర్ చంద్రమోహన్, ప్రోగ్రెసివ్ జర్నలిస్ట్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఏనుగుల వీరాంజనేయులు, రామారావు ,మోహన్ రావు, అప్పారావు, వెంకటేశ్వరరావు, పలువురు ప్రజాప్రతినిధులు, బంధు మిత్రులు తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

మైనారిటీ సంక్షేమ శాఖలో అవినీతి, అక్రమ నియామకాలపై చర్యలు ఎప్పుడు..?

-కుట్టు మిషన్ల పంపిణీలో భారీగా అక్రమాలు జరిగినట్లు ఆరోపణలు

-నియామక ఉత్తర్వులు లేకుండానే ఏళ్ల తరబడి ఉద్యోగం.. ప్రభుత్వ జీతం పొందుతున్నారని ఫిర్యాదు

-ప్రజావాణిలో ఫిర్యాదు చేసినా ఫలితం శూన్యం

-కాంగ్రెస్ నాయకురాలు షబాన మహమ్మద్ ఆరోపణలు...

-జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు.. చర్యలు తీసుకోకుంటే ధర్నా చేస్తామని హెచ్చరిక

కరీంనగర్,అక్టోబర్29(స్టాఫ్ రిపోర్టర్):

కరీంనగర్ జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖలో జరుగుతున్నాయని ఆరోపిస్తున్న అవినీతి, అక్రమ నియామకాలు, కుట్టు మిషన్ల పంపిణీలో అవకతవకలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని హుస్సేన్‌పురా 33వ డివిజన్ కాంగ్రెస్ నాయకురాలు షబానా మహమ్మద్ జిల్లా కలెక్టర్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జిల్లా మైనారిటీ సంక్షేమ కార్యాలయంలో డేటా ఎంట్రీ ఆపరేటర్‌గా పనిచేస్తున్న మహమ్మద్ బఖ్తియార్ 2017 నుంచి ఎలాంటి అధికారిక నియామక పత్రం లేదా ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీ ఉత్తర్వులు లేకుండానే విధులు నిర్వహిస్తూ ప్రభుత్వ జీతం పొందుతున్నారని ఆరోపించారు. పేద, అర్హులైన మైనారిటీల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలలోనూ అక్రమాలు జరుగుతున్నాయని ఆమె ఆరోపించారు. ముఖ్యంగా కుట్టు మిషన్ల పంపిణీ సమయంలో లబ్ధిదారుల జాబితాలో మార్పులు చేసి, వందలాది మిషన్లను స్నేహితులు, బంధువులు, ఇతరులకు కేటాయించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. కొందరి ఆధార్ కార్డుల జిరాక్స్ కాపీల ఆధారంగా వేర్వేరు పేర్లతో మిషన్లు పంపిణీ చేసి, అసలైన లబ్ధిదారులకు అన్యాయం చేశారని ఆరోపించారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి అర్హులకు న్యాయం చేయాలని ఆమె డిమాండ్ చేశారు. మహమ్మద్ బఖ్తియార్ అనధికార నియామకం, ప్రభుత్వ ఉత్తర్వులు లేకుండా జీతం పొందుతున్న అంశంపై 2025 జూలైలో ఉన్నతాధికారుల స్థాయిలో విచారణ జరిగినట్లు షబానా మహమ్మద్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. విజిలెన్స్ విచారణలో నియామకం అనధికారికమని తేలడంతో ఆయనను ఉద్యోగం నుంచి తొలగించినట్లు తనకు తెలిసిందని తెలిపారు. అయినప్పటికీ, ప్రస్తుతం ఆయన అదే కార్యాలయంలో అదే హోదాలో ఎలా కొనసాగుతున్నారని ప్రశ్నించారు.ఈ విషయంపై ప్రజావాణిలో ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆమె విమర్శించారు. అక్రమంగా ఉద్యోగం పొందినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తిపై చర్యలు తీసుకోకుండా మైనారిటీ సంక్షేమ శాఖకు చెందిన కొందరు అధికారులు అండగా నిలుస్తున్నారని ఆరోపించారు. ఏళ్ల తరబడి అనధికారికంగా ఉద్యోగం చేస్తూ ప్రభుత్వ రికార్డుల్లో పేరు



నమోదు చేసుకుని జీతం పొందుతున్నారని ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తిపై చర్యలు తీసుకోకపోతే ప్రభుత్వ వ్యవస్థలపై ప్రజలకు నమ్మకం కోల్పోయే ప్రమాదం ఉందని షబానా మహమ్మద్ అన్నారు.జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి మైనారిటీ సంక్షేమ శాఖలోని అక్రమ నియామకాలపై, కుట్టు మిషన్ల పంపిణీలో జరిగినట్లు ఆరోపిస్తున్న అవకతవకలపై ఉన్నత స్థాయి విచారణ జరిపించాలని ఆమె డిమాండ్ చేశారు. ఆరోపణలు రుజువైతే బాధ్యులపై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి ఆందోళన చేపడతామని షబానా మహమ్మద్ హెచ్చరించారు.


బంగారం ధరలు

manepally®
Jewellers Pvt. Ltd.
trusted legacy since 1890
MANEPALLY DIGITAL GOLD APP
Google play App Store
GOLD & SILVER RATES
24 kt ₹ 1,43,950 10gms
22 kt ₹ 1,31,950 10gms
SILVER ₹ 1,99,900 1kg
Contact: 6309 111299 | 99120 10888

మున్నూరు కాపు ఆత్మగౌరవ భవనానికి రూ.5 కోట్ల నిధులు మంజూరు

-తొలి విడత నిధుల చెక్కును అందజేసిన మంత్రి పొన్నం ప్రభాకర్...

-కాంగ్రెస్ ప్రభుత్వానికి సంఘం నాయకుల కృతజ్ఞతలు....

కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ అక్టోబర్ 29



తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం ఆత్మగౌరవ భవన నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. కోకాపేట్‌లో గత ప్రభుత్వం కేటాయించిన ఐదు ఎకరాల స్థలంలో భవన నిర్మాణం కోసం మొత్తం రూ. 10 కోట్లు కేటాయించగా మొదటి విడతగా రూ. 5 కోట్ల చెక్కును మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా సంఘం రాష్ట్ర చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తికి అందజేశారు. జూబ్లీహిల్స్‌లోని ఎంపీ, ఎమ్మెల్యేల కల్చరల్ సెంటర్ లో మున్నూరు కాపు సంఘం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించరు. ఈ కార్యక్రమానికి కూకట్‌ప ల్లికి చెందిన తెలంగాణ రాష్ట్ర ఓబీసీ వర్కింగ్ చైర్మన్ తూము వినయ్ కుమార్, బీసీ నాయకుడు, జర్నలిస్టు తెల్ల హరికృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మంత్రిని శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో అవినాష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్ తరలింపు కోసం మహా ర్యాలీ

-కీసర నుంచి రాంపల్లి ఎక్స్ రోడ్ వరకు ర్యాలీ

- డంపింగ్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్. ఈటల

ఎల్బీనగర్, అక్టోబర్ 29,తెహెల్క న్యూస్ ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.

జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్‌ను తరలించాలని డిమాండ్ చేస్తూ, మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ చేపట్టిన కీసర నుంచి రాంపల్లి ఎక్స్ రోడ్ వరకు నిర్వహించిన ర్యాలీ లో నాగోల్ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ పాల్గొన్నారు.జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్ కారణంగా పరిసర ప్రాంతాల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, దుర్వాసన, పర్యావరణ కాలుష్యం వంటి సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, ప్రజలకు ఉపశమనం కలిగించేలా డంపింగ్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలనే డిమాండ్‌తో ఈ ర్యాలీ నిర్వహించబడింది. ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ, డంపింగ్ యార్డ్ సమస్యతో ఇబ్బందులు పడుతున్న ప్రాంతాల ప్రజలకు న్యాయం జరగాలని నాయకులు డిమాండ్ చేశారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రజాప్రతినిధులు, నాయకులు సమిష్టిగా ముందుకు రావాల్సిన అవసరాన్ని ఈ ర్యాలీ చాటిచెప్పింది. ఈ కార్యక్రమంలో నాగోల్ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ తో పాటు బీజేపీ నాయకులు, సాయి నగర్ పోచమ్మ ఎల్లమ్మ దేవాలయం చైర్మన్ సిద్ధాల ఐలయ్య, పంగ శ్యామ్ కుమార్, బద్దం బాలకృష్ణ గౌడ్, కాలం శెట్టి లయ, నూకల పద్మారెడ్డి, చంద్రశేఖర్ నరేష్ గౌడ్, బీజేవైఎం అధ్యక్షులు కన్నా యాదవ్, చంద్రశేఖర్ రావుల శ్రీనివాస్, రాఘవాచారి తదితరులు పాల్గొన్నారు.

నూతన ఆధార్ సేవా కేంద్రం ప్రారంభం

-నూతన ఆధార్ సేవా కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

- ప్రజలకు జిల్లా కేంద్రంలోనే మెరుగైన ఆధార్ సేవలు అందుబాటులోకి: జిల్లా కలెక్టర్

కామారెడ్డి, అక్టోబర్ 29, (తెహెల్క న్యూస్):



కామారెడ్డి జిల్లా ప్రజలకు జిల్లా కేంద్రంలోనే మెరుగైన ఆధార్ సేవలు అందుబాటులోకి ఉంటాయని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ తెలిపారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో నూతన ఆధార్ సేవా కేంద్రాన్ని ఆయన గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ., ఈ కేంద్రం హైదరాబాద్‌లోని ప్రాంతీయ కార్యాలయానికి అనుబంధంగా పనిచేస్తుందని, ప్రజలకు ఆధార్ నమోదు, ఆధార్ వివరాల సవరణలతో పాటు ఇతర ఆధార్ సంబంధిత సేవలను సులభంగా అందించేందుకు ఇది దోహదపడుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని 14 జిల్లాల్లో ఆధార్ సేవా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని, అందులో భాగంగా కామారెడ్డి జిల్లాలో ఈ కేంద్రాన్ని ప్రారంభించడం సంతోషకరమని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్న 14 జిల్లాల్లో కామారెడ్డి 12వ జిల్లాగా నిలిచిందన్నారు. సాధారణ ఆధార్ కేంద్రాలతో పోలిస్తే ఈ కేంద్రంలో మరిన్ని ప్రత్యేక సేవలు అందుబాటులో ఉంటాయని కలెక్టర్ వెల్లడించారు. ఆధార్‌కు సంబంధించిన ఫిర్యాదుల పరిష్కారం, నిలిపివేయబడిన ఆధార్ నంబర్లకు సంబంధించిన సమస్యల పరిష్కార ప్రక్రియ వంటి సేవలు ఇక్కడ అందుబాటులో ఉంటాయని వివరించారు. గతంలో ఆధార్‌కు సంబంధించిన కొన్ని ప్రత్యేక సేవలు పొందేందుకు హైదరాబాద్‌కు వెళ్లాల్సి వచ్చేదని, ప్రస్తుతం జిల్లా కేంద్రంలోనే ఈ సేవలు అందుబాటులోకి రావడంతో ప్రజలకు సమయం, ప్రయాణ ఖర్చులు ఆదా అవుతాయని తెలిపారు. ప్రజలు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజలకు నిరంతరాయంగా ఆధార్ సేవలు అందించేందుకు భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ తరఫున ప్రత్యేక అధికారి కూడా ఈ కేంద్రంలో అందుబాటులో ఉంటారని కలెక్టర్ పేర్కొన్నారు. ఆధార్ సంబంధిత సమస్యల పరిష్కారంలో ఈ కేంద్రం ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీధర్ రెడ్డి, ఎంపీడీవో హెబ్సీబా రాణి, ఈడియం ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌నినో వార్డు సభల నిర్వహణపై కౌన్సిల్ సమావేశం



తెహెల్క న్యూస్ భువనగిరి 29-10-2026

నేడు భువనగిరి పురపాలక సంఘం చైర్ పర్సన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ అధ్యక్షతన కౌన్సిల్ హాల్ లో ప్రత్యేక కౌన్సిల్ సమావేశం నిర్వహించబడింది.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, ఎల్‌నినో ప్రభావం వలన తలెత్తే త్రాగునీటి కొరతను అధిగమిం చుటకు రేపు మరియు ఎల్లుండి అనగా 30.10.2026,31.10.20 26 తేదీలలో మున్సిపాలిటీ పరి ధిలోని 35 వార్డులలో వార్డు సభ లు నిర్వహించాలని నిర్ణయించ డమైనది. ఈసందర్భంగా చైర్మన్ మాట్లాడు తూ,ప్రతి వార్డులో త్రాగునీటి స మస్యలను ప్రజల నుండి నేరుగా తెలుసుకుని,వార్డు వారీగా మైక్రో ప్లాన్ తయారు చేయాలని,ఉత్త మంగా నీరు ఉన్న బోరుబావుల వివరాలు,కొత్త బోరుబావులఅవ సరం,ట్యాంకర్ల అవసరం వంటి అంశాలతో నివేదికను సిద్ధం చేయాలని ఆదేశించారు. వార్డు సభలను అన్ని వార్డులలో ఉద యం 10గంటల నుండి నిర్వహిం చి,జియో ట్యాగ్ ఫోటోలు,మిని ట్స్ హాజరు పట్టికలతో సహా నివే దికలను 31.10.2026 లోగా సమర్పి ంచాలని కమీషనర్ ఆదే శించారు.ఈ సమావేశంలో వైస్ చైర్మన్ పోతం శెట్టి మంజుల వెంకటేశ్వర్లు కమీషనర్ కె. చంద్ర ప్రకాష్ రెడ్డి, కౌన్సి లర్లు,కో-ఆప్షన్ సభ్యులు, అధికారులు,హాజు లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉప్పరపల్లి స్కూల్లో 'ఈ-వేస్ట్' సేకరణ

-పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత: హెచ్.ఎం. జయ.

తెహెల్క న్యూస్ అక్టోబర్ 29:

పర్యావరణాన్ని పరిరక్షించడంలో భాగంగా ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం 'ఈ-వేస్ట్' (ఎలక్ట్రానిక్ వ్యర్థాల) సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్.ఎం. తేజావత్ జయ మాట్లాడుతూ పాత ఎలక్ట్రానిక్ వస్తువులను సాధారణ చెత్తలో వేయకుండా రీసైక్లింగ్ చేయడం ద్వారా నేల, నీరు, గాలి కాలుష్యాన్ని అరికట్టవచ్చని తెలిపారు. విద్యార్థులు తమ ఇళ్లలోని ఈ-వేస్ట్‌ను సేకరించి పాఠశాలలో అందించాలని సూచించారు.?సైన్స్ ఉపాధ్యాయులు శశిధర్, పిన్నింటి బాలాజీ రావుల నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంతోష్ కుమార్, ఉదయ్ కుమార్, ఎల్. మొగిలి, సతీష్ కుమార్, రమాదేవి, రామకృష్ణ, క్రాఫ్ట్ టీచర్ ఇందిర, జూనియర్ అసిస్టెంట్ జాహేద్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

పట్టణంలో మాజీ మంత్రి జగదీశ్ రెడ్డికి బీఆర్ఎస్ నాయకుల స్వాగతం



తెహెల్క న్యూస్ భువనగిరి 29-10-2026

మాజీ మంత్రి,సూర్యాపేట ఎమ్మె ల్యే గుంతకంట్ల జగదీశ్ రెడ్డి ఆలే రు పర్యటనకు వెళ్తూమార్గమధ్య లో న్యూ వివేరా హోటల్ వద్ద కాసేపు ఆగారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ జిల్లా దీ=నా పార్టీ జిల్లా నాయ కులు కుతాడి సురేష్ ఆయనకు స్వాగతం పలికారు.జగదీశ్ రెడ్డిని కలిసిన వారిలో , మండల పార్టీ అధ్యక్షులు,సర్పం చ్ జనగాం పాండు,సర్పంచుల పోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జక్క రాఘవేంద్ర రెడ్డి,బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ,సిరివెనికుంట సర్పంచ్ వెంకటేష్ తదితరులు ఉన్నారు.

కొత్తపేట్ డివిజన్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమం



ఎల్బీనగర్,అక్టోబర్ 29,తెహెల్క న్యూస్ ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.

హైదరాబాద్ –రంగారెడ్డి –మహబూబ్ నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి. ఎల్బీనగర్ నియోజకవర్గ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి కొత్తపేట డివిజన్ పరిధిలోని మోహన్ నగర్ వద్ద జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్హులైన పట్టభద్రులందరూ ఎమ్మెల్సీ ఓటరుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని,ప్రజాస్వామ్య ప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగస్వా ములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.పట్టభద్రులు తమ ఓటు హక్కు ను వినియోగించుకునేలా ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పిం చాలని సూచించారు.ఇట్టి కార్యక్రమంలో డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు లింగాల రాహుల్ గౌడ్,జహీర్ ఖాన్,పాండుగౌడ్,రూపసింగ్, అనురాధ, పద్మ, విజయలక్ష్మి, రాజు, లింగేశ్వర్, శశి, భాస్కర్, శీను తదితరులు పాల్గొన్నారు.

నీటి సంరక్షణలో ప్రజా భాగస్వామ్యం - 'PAANI' యాప్ తో ఫిర్యాదులకు అవకాశం

–HMWSSB పిలుపు: ప్రతి ఇంట్లో 20% నీటి పొదుపు



హైదరాబాద్ తెహెల్క న్యూస్:

నీటి సంరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని HMWSSB పేర్కొంది. రాబోయే ఎల్–నినో నేపథ్యంలో తాగునీటి సవాళ్లను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపడుతోందని, ప్రతి కుటుంబం నీటి వినియోగాన్ని 20% తగ్గించుకోవాలని సూచించింది.తాగునీటి వృథా, దుర్వినియోగాన్ని అరికట్టేందుకు జలమండలి 'PAANI' మొబైల్ యాప్‌ను అందుబాటులోకి తెస్తోంది. ప్రజలను నీటి సంరక్షణ ఉద్యమంలో భాగస్వాములను చేయడమే లక్ష్యం.

–సేవ్ వాటర్ వాలంటీర్ నమోదు:

ఆసక్తి ఉన్న పౌరులు HMWSSB వెబ్‌సైట్‌లో ప్రభుత్వ గుర్తింపు పత్రంతో Save Water Volunteerగా నమోదు చేసుకోవచ్చు. పరిశీలన అనంతరం గుర్తింపు లభిస్తుంది. గూగుల్ ప్లే స్టోర్ నుంచి PAANI యాప్ డౌన్‌లోడ్ చేసుకుని ఫిర్యాదులు చేయవచ్చు.ప్రతి ఫిర్యాదుపై ఫొటో ధ్రువీకరణ ఉం టుంది, వాలంటీర్ వివరాలు గోప్యంగా ఉంటాయి. అధికారులు క్షేత్రస్థా యిలో పరిశీలించి, దుర్వినియోగం నిర్ధారణ అయితే నోటీసులు, జరిమా నాలు విధిస్తారు.ఉత్తమ వాలంటీర్లను ముఖ్యమంత్రి స్వయంగా అభినం దిస్తారు. తాగునీటిని తాగడానికి, అత్యవసర గృహ అవసరాలకే వాడాల ని, వాహనాలు, ఫ్లోర్లు కడగడం, ట్యాంకులు పొంగి పొర్లడం నివారిం చాలని, ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని సూచించింది. పార్కు లు, నిర్మాణ, పారిశ్రామిక అవసరాలకు STP శుద్ధి నీటిని వాడాలని కోరింది. నినాదం: ప్రతి చుక్కను కాపాడుదాం – ప్రతి ఒక్కరం వాటర్ వారియర్ గా మారుదాం!

సురక్షిత బాల్యం.. పోక్సో చట్టంపై అవగాహన

– సురక్షిత బాల్యం అభియాన్‌లో భాగంగా న్యాయ అవగాహన కార్యక్రమాలు.

– ముఖ్య అతిథులుగా సీనియర్ సివిల్ జడ్జి టి. నాగరాణి, జూనియర్ సివిల్ జడ్జి బి. దీక్ష.



కామారెడ్డి, అక్టోబర్ 29 (తెహెల్క న్యూస్):

బాలలపై లైంగిక వేధింపులను అరికట్టి, వారికి సురక్షితమైన వాతావరణం కల్పించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని న్యాయ మూర్తు లు సూచించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ (డీఎల్ఎస్ఏ) ఆధ్వర్యంలో సురక్షిత బాల్యం అభి యాన్‌లో భాగంగా పోక్సో చట్టం, బాలల హక్కులు, సురక్షిత ఇంటర్నెట్ వినియోగంపై జిల్లాలోని పాఠశా లల్లో న్యాయ అవగాహన కార్యక్రమాలు నిర్వహిం చారు. కామారెడ్డిలో నిర్వహించిన కార్యక్రమానికి మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి బి. దీక్ష ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ., ప్రతి చిన్నారికి భయరహితమైన బాల్యాన్ని అందించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యతని పేర్కొన్నారు.

–గుడ్ టచ్–బ్యాడ్ టచ్, సైబర్ వేధింపులపై సూచనలు

బాలలపై లైంగిక వేధింపులు, దోపిడీ, అక్రమ రవాణా వంటి నేరాలను అరికట్టేందుకు పోక్సో చట్టంపై అవగాహన అవసరమన్నారు. పిల్లల వ్యక్తిగత సమాచారం, ఫొటోలు, చిరునామా, ఫోన్ నంబర్లు, పాస్‌వర్డ్‌లను ఆన్‌లైన్‌లో అపరిచితులతో పంచు కోవద్దని సూచించారు. సైబర్ వేధింపులు లేదా అనుమానాస్పద పరిచయాలు ఎదురైతే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు తెలియజేయాలని చెప్పారు. అనం తరం బాలల రక్షణ, సురక్షిత ఇంటర్నెట్ వినియో గంపై రూపొందించిన పోస్టర్‌ను ఆవిష్కరించి, విద్యా ర్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు వై. రమణరావు, కోర్టు సిబ్బంది జె. సాయి ప్రణీత్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

–అడ్లూరు ఎల్లారెడ్డిలోనూ అవగాహన

సదాశివనగర్ మండలం అడ్లూరు ఎల్లారెడ్డి జెడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమానికి డీఎల్ఎస్ఏ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి టి. నాగరాణి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యా ర్థులకు పోక్సో చట్టంలోని నిబంధనలు, గుడ్ టచ్–బ్యాడ్ టచ్ మధ్య తేడాలు, బాలలపై వేధింపులు ఎదురైనప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిం చారు. పిల్లలు తమకు ఎదురయ్యే ఇబ్బందులను భయపడకుండా పెద్దలకు తెలియజేయాలని సూచిం చారు. బాలల హక్కుల పరిరక్షణకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు దుబ్బాక శంకర్, రాములు, శ్రీనివాస్, శశిరేఖ, ఏఏపీసీ చైర్మన్ సంకరి లావణ్య, ఆర్ఐ చెన్నారెడ్డి, పారా లీగల్ వాలంటీర్లు (పీఎల్‌వీలు) షేక్ అలీ ముద్దీన్, అబ్దుల్లాతీఫ్, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం నిర్వహణకు సహకరించిన డీఎల్ఎస్ఏ, పీఎల్‌వీలకు ప్రధానోపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

గిరిజనుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

–షెడ్యూల్డ్ తెగల కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్

కామారెడ్డి, అక్టోబర్ 29, (తెహెల్క న్యూస్):

గిరిజనుల సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, వారి హక్కుల పరిరక్షణకు, సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని షెడ్యూల్డ్ తెగల కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ సూచించారు. గురువారం కామారెడ్డి జిల్లా గాంధారి మండలంలో పర్యటించిన ఆయన సేవాలాల్ చౌరస్తా వద్ద నిర్వహించిన సమా వేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గిరిజన ప్రాం తాల్లోని సమస్యలు, తండాల అభివృద్ధి, గిరిజనులకు ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరు తదితర అంశాలపై చర్చించారు. అనంతరం వివిధ తండాల్లో పర్యటించి, స్థానిక ప్రజలను నేరుగా కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తండాల్లో క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ సంబంధిత ప్రాంతాలను పరిశీలించారు. గిరిజన ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువస్తే, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ప్రభాకర్, డీఆర్‌డీఓ దామోదర్ రెడ్డి, డీపీఓ మురళి, సీఈఓ చందర్ నాయక్, జిల్లా



గిరిజన సంక్షేమ శాఖ అధికారి సౌజన్య, తహ సీల్దార్‌తో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

తుమ్మలూరు భూముల వివాదం.. ప్లాట్లు కొనుగోలు చేయొద్దని రైతుల విజ్ఞప్తి

–5.51 ఎకరాల పిటి భూము

తెహెల్కా రంగారెడ్డి జిల్లా అక్టోబర్ 29ప్రతినిధి ఈ.పద్మారావు కాపు:

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుమ్మలూరు గ్రామంలోని సర్వే నంబర్లు 371,372,373,377లో ఉన్న 51 ఎకరాల్లా (ప్రొటెక్టెడ్ టెనెన్సీ) భూముల వివాదంపై రాష్ట్ర విజిలెన్స్ కమిటీ విచారణ చేపట్టింది. రైతుల ఫిర్యాదుల నేపథ్యంలో మహేశ్వరం ఎమ్మార్వో కార్యాలయంలో రెవెన్యూ రికార్డులను పరిశీలించి, అనంతరం వివాదాస్పద భూములను క్షేత్రస్థాయిలో సందర్శించింది.తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, కొందరు రెవెన్యూ అధికారులపై భూముల ఆక్ర మణకు ప్రయత్నిస్తున్నారంటూ రైతులు ఆరోపించారు. ఎమ్మార్వో నివేదికల్లో పరస్పర విరుద్ధమైన వివ రాలు ఉన్నాయని పేర్కొం టూ, నివేదికల తయారీ, సంబంధిత రికార్డులు, అధికారుల పాత్రపై నిష్పక్ష పాతంగా విచారణ జర పాలని కోరారు. వివాదా స్పద భూముల విలువ సుమారు రూ.300 కోట్లు ఉంటుందని రైతులు తెలిపారు. భూముల హక్కులు, రెవెన్యూ రికార్డులు, లేఅవుట్ అనుమతులపై స్పష్టత వచ్చే వరకు సంబంధిత లేఅవుట్లలో ప్లాట్లు కొనుగోలు చేయవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తమ భూములకు రక్షణ కల్పించి, విచారణలో బాధ్యులుగా తేలిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.బాధిత రైతులు గద్దగూటి నరేష్, మహేందర్, శ్రీరాములు, హరికృష్ణ, శాంతమ్మ తదితర కుటుంబ సభ్యులు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.



నేరాల నియంత్రణకు ముందస్తు చర్యలు చేపట్టాలి: ఎస్పీ

– బిక్కనూరు పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ రాజేష్‌చంద్ర.

– ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దు, పెండింగ్ కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలి:ఎస్పీ

కామారెడ్డి, అక్టోబరు 29 (తెహెల్క న్యూస్):

నేరాల నియంత్రణకు ముందస్తు చర్యలు చేపట్టాలని, ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించ వద్దని జిల్లా ఎస్పీ ఎం. రాజేష్‌చంద్ర పోలీసు సిబ్బం దికి సూచించారు. వార్షిక తనిఖీలో భాగంగా గురువారం బిక్కనూరు పోలీస్‌స్టేషన్‌ను ఆయన సంద ర్శించి, విధుల నిర్వహణ, కేసుల దర్యాప్తు, శాంతిభ ద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను సమీక్షిం చారు. స్టేషన్ సిబ్బందితో మాట్లాడి విధుల నిర్వహణ లో ఎదురవుతున్న సమస్యలను తెలుసుకున్నారు. స్టేషన్‌లోని కేసు ఫైళ్లు, కేసు డైరీలు, జనరల్ డైరీ, ఎఫ్ఐఆర్ రిజిస్టర్లు, ఇతర రికార్డులను పరిశీలించా రు. వాటిని ఎప్పటికప్పుడు నవీకరించాలని ఆదేశి ంచారు. నేరాల తీరు, రౌడీషీటర్లు, పాత నేరస్తులు, అనుమానిత వ్యక్తుల కదలికలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదు దారులతో మర్యాదగా వ్యవహరించాలని, బాధితుల సమస్యలను ఓపికగా విని చట్టప్రకారం తక్షణ చర్యలు తీసుకోవాలని ఎస్పీ స్పష్టం చేశారు. దర్యాప్తులో ఉన్న, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులను వేగంగా పరిష్కరించాలని, శాస్త్రీయ పద్ధతుల్లో సాక్ష్యాధారాలు సేకరించి నిర్ణీత గడువులో చార్జిషీట్లు దాఖలు చేయాలని సూచించారు.

–రాత్రి గస్తీ పటిష్ఠం చేయాలి

రాత్రి వేళల్లో గస్తీని పటిష్ఠం చేసి దొంగతనాలు, ఇతర నేరాలను అరికట్టాలని తెలిపారు. గంజాయి, ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగంపై ప్రత్యేక నిఘా పెట్టాలని, సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని పేర్కొ న్నారు. మహిళలు, బాలికల భద్రతకు ప్రాధాన్యమిస్తూ వారి ఫిర్యాదులపై వెంటనే స్పందించాలన్నారు. హెల్మెట్ ధరించడం, మద్యం తాగి వాహనాలు నడపకపోవడం, అతివేగాన్ని నియంత్రించడం వంటి అంశాలపై అవగాహన కల్పించి రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని సూచించారు.క్రమశిక్షణ, సమయపాలన పాటిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, పోలీసులపై ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించేలా అంకితభావంతో విధులు నిర్వహి ంచాలని ఎస్పీ ఆదేశించారు. తనిఖీలో డీఎస్పీ ఎస్. మధుసూదన్, భిక్కనూరు సీఐ జె. నరేష్, భిక్కనూర్ ఎస్‌హెచ్ఓ అనిల్, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



మంచిర్యాల జిల్లా, ఆదిలాబాద్ పరిధిలోని మోసం గ్రామ పాలనా అధికారి (GPO) ఏసీబీ కి చిక్కారు

అమీర్ హుస్సేన్, క్రైమ్ బ్యూరో చీఫ్ తెహెల్క న్యూస్

మోసం గ్రామానికి చెందిన గ్రామ పాలనా అధికారి (GPO) డి. శ్రీనివాస్, ఫిర్యాదుదారుని తండ్రి పేరును రెవెన్యూ రికార్డుల్లో సరిచేయడానికి ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించేందుకు, తద్వారా ఫిర్యాదుదారుడు, అతని సోదరుడు వ్యవసాయ భూమికి సంబంధించి వారసత్వ హక్కులు పొందేలా సహకరించేందుకు లంచం డిమాండ్ చేశారు. ఈ క్రమంలో, రూ. 22,000 లంచం తీసుకుంటుండగా ఆయనను ఏసీబీ (ఆదిలాబాద్ పరిధి) అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.దాడి సమయంలో, సదరు అధికారి తన కార్యాల యంలో రూ. 22,000 లంచం తీసుకున్నారు. ఆ లంచం సొమ్మును ఆయన వద్ద నుండి అధికారులు స్వాధీనం చేసుకున్నారు. తన అధికార హోదాను దుర్వినియోగం చేస్తూ, అధికారిక పనిని పూర్తి చేసేందుకు ఆయన లంచం డిమాండ్ చేసి స్వీకరించారు. దీనితో, సదరు అధికారిని అరెస్టు చేసి, కరీంనగర్‌లోని ఎస్‌పీఈ ,ఏసీబీ కేసుల ప్రత్యేక న్యాయస్థానం ముందు హాజరుపరిచి, జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలిస్తున్నారు. ఈ కేసుపై విచారణ కొనసాగుతోంది. భద్రతా కారణాల దృష్ట్యా ఫిర్యాదుదారుని వివరాలను గోప్యంగా ఉంచారు.

టోల్ ఫ్రీ నంబర్: 1064

ఏదైనా ప్రభుత్వ ఉద్యోగి లంచం డిమాండ్ చేస్తే, చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు ప్రజలు ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్ '1064'ను సంప్రదించవచ్చు. అలాగే, వాట్సాప్ (9440446106), ఫేస్‌బుక్ (Telangana ACB), మరియు ఎక్స్/ట్విట్టర్ (@Telangana ACB) వంటి సోషల్ మీడియా వేదికల ద్వారా కూడా తెలంగాణ ఏసీబీని సంప్రదించవచ్చు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో మరియు ప్రధాన బహిరంగ ప్రదేశాల్లో ఏసీబీకి సంబంధించిన క్యూఆర్ కోడ్ (QR Code) అందుబాటులో ఉంది. ఫిర్యాదుదారుని పేరు, వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయి.



యువతకు 'వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్' పోటీలు

- 'వన్ నేషన్-వన్ ఎలక్షన్'పై మూడు నిమిషాల ప్రసంగం.
- ఈ నెల 31న జిల్లా స్థాయి ఉపన్యాస పోటీలు.
- విజేతలకు రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో అవకాశం.
- పోస్టర్ ఆవిష్కరించిన మై భారత్ జిల్లా యువజన అధికారి రమేష్, ఆర్.కె. సీఈఓ డాక్టర్. జైపాల్‌రెడ్డి.



కామారెడ్డి, అక్టోబర్ 29, (తెహెల్కా న్యూస్):

యువతలో నాయకత్వ లక్షణాలు, ఆలోచనా శక్తిని పెంపొందించేందుకు ఈ నెల 31న కామారెడ్డిలో జిల్లా స్థాయి 'వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ (2026-27)' ఉపన్యాస పోటీలు నిర్వహించనున్నట్లు నిజామాబాద్, కామారెడ్డి మై భారత్ జిల్లా యువజన అధికారి (డివైఓ) రమేష్ తెలిపారు. ఆర్.కె. విద్యాసంస్థల సీఈఓ జైపాల్‌రెడ్డితో కలిసి గురువారం పోటీల పోస్టర్ ఆవిష్కరించారు. ఆర్.కె. డిగ్రీ, పీజీ కళాశాలలో ఉదయం 9 గంటలకు పోటీలు ప్రారంభమవుతాయి. 18 నుంచి 25 ఏళ్లలోపు కామారెడ్డి జిల్లా యువతీ యువకులు అర్హులు. ఆసక్తి గలవారు మై భారత్ పోర్టల్‌లో ముందుగా పేర్లు నమోదు చేసుకోవాలి. 'వన్ నేషన్-వన్ ఎలక్షన్' అంశంపై మూడు నిమిషాలపాటు ప్రసంగించాలి.

-సమన్వయకర్తగా టి.జీ సౌత్ క్యాంపస్ అసిస్టెంట్ ప్రొఫెసర్ అంజయ్య

జిల్లా స్థాయిలో మొదటి మూడు స్థానాల్లో నిలిచినవారు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికవుతారు. అక్కడ ప్రతిభ చాటితే వచ్చే ఏడాది జనవరిలో న్యూఢిల్లీలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం లభిస్తుంది. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జైపాల్‌రెడ్డి కోరారు. కార్యక్రమ సమన్వయకర్తగా తెలంగాణ విశ్వవిద్యాలయం సౌత్ క్యాంపస్ అసిస్టెంట్ ప్రొఫెసర్ అంజయ్య వ్యవహరిస్తారు. కార్యక్రమంలో డీన్ నవీన్, ప్రిన్సిపల్ గోవర్ధన్‌రెడ్డి, గంగాధర్, శ్రీధర్, లింగం, అధ్యాపకులు పాల్గొన్నారు.

నా కుటుంబం పట్ల వివక్ష చూపారు.. విమానయాన సిబ్బంది ప్రవర్తన షాకింగ్‌గా అనిపించింది: సంగక్కర



శ్రీలంక క్రికెట్ దిగ్గజం, మాజీ కెప్టెన్ కుమార సంగక్కర సంచలన ఆరోపణలు చేశాడు. ఐర్లాండ్‌లోని డబ్లిన్ విమానాశ్రయంలో 'రయన్‌ఎయిర్' విమానయాన సంస్థ సిబ్బంది తన కుటుంబం పట్ల వివక్ష పూరితంగా, బెదిరింపు ధోరణిలో ప్రవర్తించారని ఆరోపించాడు. ఈ షాకింగ్ అనుభవాన్ని సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా సంగక్కర పంచుకున్నాడు."డబ్లిన్‌లోని రయన్‌ఎయిర్ గేట్ సిబ్బందితో ఎవరికైనా వివక్షపూరిత అనుభవాలు ఎదురయ్యాయా? నాకు, నా కుటుంబానికి ఇప్పుడే అలాంటి అనుభవం ఎదురైంది. ఇది చాలా షాకింగ్‌గా ఉంది. వాళ్లు మాట్లాడిన తీరు, ప్రొసీజర్‌ను తప్పుగా హ్యాండిల్ చేయడం, బెదిరింపు ధోరణి ఆమోదయోగ్యం కాదు. ఏ ప్రయాణికుడికీ ఇలా జరగకూడదు. డబ్లిన్‌లో నాకు ఎదురైన తొలి చేదు అనుభవం ఇదే" అని సంగక్కర తన పోస్ట్‌లో పేర్కొన్నాడు. అయితే, సిబ్బందితో వివాదానికి దారితీసిన కచ్చితమైన కారణాలను వెల్లడించలేదు. సంగక్కర పోస్ట్‌పై సంజీవ వీరవారణ అనే మరో శ్రీలంక వ్యక్తి స్పందిస్తూ, తాను కూడా పశ్చిమ దేశాల్లో తరచూ వివక్షను ఎదుర్కొన్నానని తెలిపారు. దీనికి సంగక్కర బదులిస్తూ.. "ఇలాంటివి ఎదురైనప్పుడు చాలా కలత చెందుతాం" అని వ్యాఖ్యానించాడు. ఈ ఆరోపణలపై రయన్‌ఎయిర్ సంస్థ ఇంకా అధికారికంగా స్పందించలేదు.కుమార సంగక్కర శ్రీలంక క్రికెట్ చరిత్రలో గొప్ప బ్యాటర్లలో ఒకడిగా ఖ్యాతిగాంచాడు. 2015లో అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన అతడు, 134 టెస్టులు, 404 వన్డేలలో దేశానికి ప్రాతినిధ్యం వహించాడు. శ్రీలంక జట్టు 2007, 2011 ప్రపంచకప్ ఫైనల్స్‌కు చేరడంలో కీలక పాత్ర పోషించాడు. ప్రస్తుతం ఐపీఎల్ లో రాజస్థాన్ రాయల్స్ జట్టుకు హెడ్ కోచ్‌గా వ్యవహరిస్తున్నాడు. ఇంతటి పేరున్న క్రీడాకారుడు చేసిన ఆరోపణలతో ఈ విషయం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

'వేడినీళ్లు తాగు బాబూ'.. సూర్యవంశీకి మహిళా అభిమాని ప్రేమపూర్వక సలహా.. నెటిజన్ల మనసు గెలుస్తున్న వీడియో!

భారత యువ క్రికెటర్, 15 ఏళ్ల వైభవ్ సూర్యవంశీకి ఓ అభిమానితో జరిగిన సంభాషణ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అయింది. న్యూజిలాండ్‌తో జరిగిన మూడో టీ20 మ్యాచ్ అనంతరం చోటుచేసుకున్న ఈ ఘటన నెటిజన్ల మనసులను గెలుచుకుంది. ఆప్యాయత నిండిన ఈ వీడియోపై ప్రశంసలు కురుస్తున్నాయి. వివరాల్లోకి వెళితే.. వెల్లింగ్‌టన్‌లో న్యూజిలాండ్‌పై భారత్ ఆరు వికెట్ల తేడాతో విజయం సాధించిన తర్వాత, వైభవ్ బౌండరీ లైన్ వద్ద అభిమానులకు ఆటోగ్రాఫ్‌లు ఇస్తున్నాడు. అదే సమయంలో స్టాండ్స్‌లో ఉన్న ఓ మహిళా అభిమాని.. "వైభవ్.. మేము కూడా బల్లియా నుంచే వచ్చాం. ఎలా ఉన్నావ్? వేడి నీళ్లు తాగు, చల్లటి నీళ్లు తాగొద్దు" అని హిందీలో ఆప్యాయంగా పలకరించారు. న్యూజిలాండ్‌లోని చల్లటి వాతావరణంలో, ఓ తల్లిలా ఆమె ఇచ్చిన సలహాకు వైభవ్ చిరునవ్వుతో బదులిచ్చాడు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. వైభవ్ సొంత ఊరు బల్లియా నుంచే తాము కూడా వచ్చామని చెప్పి, అతని ఆరోగ్యంపై చూపిన శ్రద్ధ అందరినీ ఆకట్టుకుంది. బ్యాటింగ్‌తోనే కాకుండా, తన ప్రవర్తనతోనూ వైభవ్ అభిమానులను సంపాదించు కుంటున్నాడని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ నిర్దేశించిన 199 పరుగుల లక్ష్య ఛేదనలో వైభవ్ సూర్యవంశీ కేవలం 19 బంతుల్లో 45 పరుగులు చేసి మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు.



అభిషేక్ శర్మ (113)తో కలిసి బలమైన భాగస్వామ్యం నెలకొల్పి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఈ విజయంతో భారత్ 3-0 తేడాతో సిరీస్‌ను కైవసం చేసుకుంది.

స్పోర్ట్స్

శ్రేయస్ అయ్యర్‌తో తన బంధంపై తిలక్ కామెంట్స్.. గంభీర్ సందేశం కూడా రివీల్!



న్యూజిలాండ్ గడ్డపై భారత జట్టు విజయాల జోరు కొనసాగుతోంది. వరుసగా మూడు టీ20లు గెలిచి సిరీస్‌లో 3-0తో ఆధిక్యంలో నిలిచింది. ఈ విజయాల్లో యువ బ్యాటర్ తిలక్ వర్మ కీలక పాత్ర పోషిస్తున్నాడు. ముఖ్యంగా ఒత్తిడిలోనూ సంయమనంతో ఆడుతూ జట్టును గెలిపిస్తున్నాడు. ఈ క్రమంలో కెప్టెన్ శ్రేయస్ అయ్యర్‌తో తనకున్న సమన్వయం, కోచ్ గౌతమ్ గంభీర్ ఇచ్చిన సందేశం గురించి తిలక్ ఆసక్తికర విషయాలు వెల్లడించాడు. మిగిలిన రెండు మ్యాచ్‌ల్లోనూ గెలిచి సిరీస్‌ను 5-0తో ముగించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశాడు. తిలక్ మాట్లాడుతూ.. మైదానంలో కెప్టెన్ శ్రేయస్ అయ్యర్‌తో తనకు మంచి సమన్వయం ఉందని చెప్పాడు. కెప్టెన్ ఒక్కడే ప్రతి విషయాన్ని గమనించడం కష్టమని, అందుకే ఇద్దరూ ఎప్పటికప్పుడు మాట్లాడుకుంటామని వివరించాడు. తాను ఏయే విషయాల్లో సాయం చేయగలనో చర్చిస్తానని, అవసరమైనప్పుడు శ్రేయస్ కూడా తన సలహాలు తీసుకుంటాడని తెలిపాడు. మైదానంలో చిన్న చిన్న బాధ్యతలు పంచుకోవడం తనకు నచ్చిందని చెప్పాడు. బ్యాటింగ్ స్థానంలో మార్పులపైనా తిలక్ స్పందించాడు. గతంలో మూడో స్థానంలో బ్యాటింగ్ చేసిన తాను.. ఇప్పుడు ఐదు లేదా ఆరో స్థానంలో దిగుతున్నానని తెలిపాడు. ఈ పాత్రకు అలవాటు పడేందుకు తనలోని దూకుడైన ఆట ఉపయోగపడుతోందన్నాడు. మొదటి బంతికే భారీ షాట్ ఆడే అవకాశం ఉంటేనే ప్రయత్నిస్తానని, లేకుంటే సింగిల్స్, డబుల్స్‌తో ఇన్నింగ్స్‌ను ముందుకు తీసుకెళ్తానని వివరించాడు.

ఆ పాత్ర కోసం ప్రాణం పణంగా పెట్టా: రెజీనా కసాండ్రా



నటి రెజీనా కసాండ్రా తన సినీ కెరీర్‌లో తొలిసారిగా ఒక పూర్తిస్థాయి కమర్షియల్ విలన్‌గా నటిస్తున్నట్లు తెలిపారు. సుందర్ సి దర్శకత్వంలో తెరకెక్కిన 'మూకుత్తి అమ్మన్ 2' చిత్రంలో తాను పోషించిన 'భైరవి' అనే పవర్‌ఫుల్ నెగెటివ్ పాత్ర కోసం ప్రాణం పెట్టి నటిం చానని ఆమె అన్నారు. ఈ సినిమా ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లో పాల్గొన్న రెజీనా పలు ఆసక్తికర విషయాలు పంచుకు న్నారు. ఈ సందర్భంగా దర్శకుడు సుందర్ సి పై రెజీనా ప్రశం సలు కురిపించారు. "గత 30 ఏళ్లుగా తమిళ చిత్ర పరిశ్రమలో ఉంటూ, ఇతర పరిశ్రమలకు వెళ్లకు ండానే తమిళ సినిమాను పాన్- ఇండియా స్థాయికి తీసుకెళ్లిన గొప్ప వ్యక్తి సుందర్ సి. అలాంటి దర్శకుడి సినిమాలో ఇంత బలమైన విలన్ పాత్ర లభించడం సంతోషంగా ఉంది. ఇందులో నయన తారతో నా ఫైట్ సీన్స్ ప్రేక్షకులకు గూస్‌బంప్స్ తెప్పిస్తాయి" అని ధీమా వ్యక్తం చేశారు. 2020లో ఘన విజయం సాధించిన 'మూకుత్తి అమ్మన్' చిత్రానికి సీక్వెల్‌గా ఈ సినిమా రాబోతోంది. సుందర్ సి దర్శకత్వం వహించిన ఈ డివోషనల్ కామెడీ చిత్రాన్ని ఇషారి కె. గణేశ్ నిర్మిం చారు. ఇందులో నయనతార, ఖుష్బూ, స్నేహ కీలక పాత్రలు పోషిం చారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం నవంబర్ 6న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. సినిమా పూజ నుంచి ప్రీ-రిలీజ్ ఈవెంట్ వరకు ప్రతీది ఎంతో గ్రాండ్ గా నిర్వహించిన నిర్మాత ఇషారి కె. గణేశ్ కు రెజీనా ధన్యవాదాలు తెలి పారు. ఇలాంటి భారీ బడ్జెట్ మహిళా ప్రాధాన్య చిత్రాలు నిర్మిం చడం తనలాంటి ఎందరో నటీమణులకు కొత్త ఆశను, ఆత్మవిశ్వా సాన్ని ఇస్తుందని, కథను నమ్మి ముందుకొచ్చే నిర్మాతలకు అందరూ మద్దతుగా నిలవాలని ఆమె కోరారు.

'పాల వంటి శరీరం' ని వ్యాఖ్యలపై తమన్నా ఏమన్నారంటే..!



సీనియర్ నటుడు అన్నూ కపూర్ గతంలో తన శరీరాకృతిపై చేసిన 'దూధియా బదన్' (పాల వంటి శరీరం) వ్యాఖ్యలపై నటి తమన్నా భాటియా తొలిసారి స్పందించారు. ఇలాంటి ప్రతికూల విషయాలను తాను పట్టించుకోనని, వాటిని వడపోసి తన పనిపైనే దృష్టి సారిస్తానని ఆమె స్పష్టం చేశారు. ఈ వ్యాఖ్యలు చేసిన ఏడాది తర్వాత ఆమె ఈ వివాదంపై మౌనం వీడారు.ఇతాజాగా ఎన్డీటీవీ ప్రాఫిట్ ఇగ్నైట్ 2026 కార్యక్రమంలో పాల్గొన్న తమన్నాను ఈ విషయంపై ప్రశ్నించగా, ఆమె తన అభిప్రా యాన్ని పంచుకున్నారు. "ఒక సృజనాత్మక వ్యక్తిగా మనం వినడం చాలా ముఖ్యం. విన్నవాటిలో దేన్ని ఉంచుకోవాలి, దేన్ని వదిలే యాలి అనేది అర్థం చేసుకోవాలి. ఒక మహిళగా మీరు కూడా అర్థం చేసుకోగలరు.. మనం ఇలాంటి వాటికి ప్రాధాన్యత ఇస్తూ పోతే జీవితంలో ముందుకు సాగలేకపోవచ్చు" అని తమన్నా హుందాగా సమాధా నమిచ్చారు. తాను అలాంటి వ్యాఖ్యలను అసలు పట్టిం చుకోనని, తన నటన, కెరీర్‌కే మొదటి ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. "నేను నా పనిపైనే దృష్టి పెడ తాను. నేను ఏం చేయాలనుకుంటున్నానో దానిపైనే ఫోకస్ చేస్తాను" అని అన్నారు. నటనను కేవలం కెరీర్‌గా కాకుండా ఒక సేవగా భావి స్తానని, అందుకే తన పని ప్రేక్షకులకు బాగా చేరువవుతుందని ఆమె వివరించారు. ఏమిటీ వివాదం? 2025లో 'స్త్రీ 2' చిత్రంలోని 'ఆజ్ కీ రాత్' పాటలో తమన్నా నటనను చూసిన అన్నూ కపూర్, ఆమె 'పాల వంటి ముఖం, శరీరం' పిల్లలు హాయిగా నిద్రపోవ డానికి సాయప డతాయని, ఇది దేశానికి ఒక వరం లాంటిదని వ్యాఖ్యానిం చారు. ఆమె నటనను కాకుండా శరీరంపై వ్యాఖ్యలు చేయడంతో ఆ యనపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. అయితే, ఈ ఏడాది జూలైలో అన్నూ కపూర్ తన వ్యాఖ్యలను సమర్థించు కున్నారు. ఒకవేళ తన మాటల వల్ల తమన్నా బాధపడి ఉంటే క్షమా పణ చెబుతానని కూడా ఆయన పేర్కొన్నారు.

నటిని కాకుంటే క్రికెటర్ అయ్యేదాన్ని: జయసుధ ఆసక్తికర వ్యాఖ్యలు

'ఒకవేళ మీకు వయసు తగ్గించుకుని గతంలోకి వెళ్లే అవకాశం వస్తే ఏం చేస్తారు?'... ఈ ఆసక్తికరమైన ఆలోచన చుట్టూ అల్లుకున్న కథే 'లవ్ ఆల్వేస్'. దక్షిణ కొరియాకు చెందిన ప్రముఖ వెబ్‌టూన్ 'వి ఆర్ సో ఓవర్... ఆర్ నాట్' ఆధారంగా రూపుదిద్దుకున్న ఈ తమిళ ఫాంటసీ రొమాన్స్ వెబ్ సిరీస్‌కు మధుమిత దర్శకత్వం వహించారు. గౌరీ కిషన్, రంజాన్ ముహమ్మద్, జయప్రకాశ్, సీనియర్ నటి జయసుధ ప్రధాన పాత్రలు పోషించారు. అక్టోబర్ 30న జియో హాట్‌స్టార్‌లో విడుదల కానున్న ఈ సిరీస్ సందర్భంగా నటీనటులు తమ అనుభవాలను, వ్యక్తిగత అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ సిరీస్‌తోనే జయసుధ ఓటీటీలో అరంగేట్రం చేస్తున్నారు. మొదట వెబ్ సిరీస్‌లో నటించడానికి ఆరోగ్యం, సౌకర్యం దృష్ట్యా కాస్త సంకోచించినా, బలమైన పాత్ర మరియు అద్భుతమైన కథనం కావడంతో అంగీకరించినట్లు ఆమె తెలిపారు. తాను కొరియన్ కంటెంట్‌కు పెద్ద అభిమానినని, 'ఏజెంట్ కిమ్ రీయాక్టివేటెడ్', 'టీచ్ యూ ఎ లెసన్' వంటి సిరీస్‌లు చూశానని చెప్పారు. అంతేకాదు, ఓటీటీలో యాక్షన్ పాత్రలు చేయడానికి కూడా తాను సిద్ధంగా ఉన్నానని అన్నారు. 'గతంలోకి వెళ్లే అవకాశం వస్తే ఏం చేస్తారు?' అని అడగ్గా, తాను మద్రాసులోని చేపాక్ క్రికెట్ గ్రౌండ్ సమీపంలో పుట్టానని, నటిని కాకపోయి ఉంటే తన చిన్ననాటి అభిరుచి అయిన క్రికెట్‌ను కెరీర్‌గా ఎంచుకునేదాన్ని అని జయసుధ తన మనసులోని మాటను బయటపెట్టారు.



PRINTED ,PUBLISHED ,OWNED BY TEHELKA MEDIA NETWORK ,DIGITAL NEWS .Regd no:2019/28814, EDITOR :K.CHANDRA SHEKHAR, EXECUTIVE EDITOR :K.SRINIVAS RAO, G6 MES Colony, Alwal , Secunderabad -500010.e-mail:Tehelkamedianetworks@gmail.com